వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

మీ లక్ష్మీ దీపపు ఒత్తులు
కార్తీక దామోదర స్వామి కొరకు
ఆర్డర్ చేయండి
నేరుగా మీ ఇంటికే అందించ
బడతాయి
పువ్వు ఒత్తులు..కాడ
ఒత్తులు..365
ఒత్తులు..కమలం ఒత్తులు
9248547596 కశింకోట
Speed Post and APSRTC
DOOR DELIVERY....48 to
72 hours లో

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 41 విశాఖపట్నం, 17 నవంబరు 2022 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## విజయవంతంగా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం

ఏపీలో వైద్యసేవల్ని జనం ఇళ్ల వద్దకే చేర్చేందుకు రూపొందించిన ఫ్యామిలీ ఫిజిషియన్ (ఫ్యామిలీ డాక్టర్) విధానంపై కొన్నిరోజులుగా నిర్వహిస్తున్న ట్రయల్ రన్ విజయవంతమైందని ప్రభుత్వం ఇవాళ ప్రకటించింది. రాష్ట్రంలో ట్రయల్ రన్ సాగుతున్న తీరుపై వైద్యారోగ్యమంత్రి విడదల రజనీ ఇవాళ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రయల్ రన్ వివరాలను వెల్లడించారు.

ఫ్యామిలీ ఫిజిషియన్ విధానంపై ఇవాళ మంగళగిరి ఏపీఐఐసీ టవర్స్ లోని వైద్య ఆరోగ్యశాఖ ప్రధాన కార్యాలయంలో మంత్రి విడదల రజనీ సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆలోచనల్లోంచి వచ్చిన గొప్ప కార్యక్రమాల్లో ఫ్యామిలీ ఫిజిషియన్ వైద్య విధానం కూడా ఒకటని ఆమె తెలిపారు. గత నెల 21వ తేదీ నుంచి ఈ కార్యక్రమం ట్రయల్ రన్ ప్రారంభమైందన్నారు. ఈ విధానం సాగుతున్న తీరు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులు, ప్రజల నుంచి వస్తున్న స్పందన, వైద్యుల నుంచి వస్తున్న సూచనలు తదితర వివరాలను అధికారుల ద్వారా మంత్రి అడిగి తెలుసుకున్నారు.

కేవలం మూడు వారాల్లోనే రాష్ట్ర వ్యాప్తంగా 4733 వైఎస్సార్ హెల్త్‌క్లినిక్‌లకు రెండుసార్లు 104 ఎంఎంయూ వాహనాలు వెళ్లాయని, సిబ్బంది రెండు విడతలుగా ఆయా గ్రామాలకే వెళ్లి వైద్య పరీక్షలు అందించారని తెలిపారు. మరో 4267 విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు 104 ఎంఎంయూ వాహనాలు ఒకసారి వెళ్లాయని వివరించారు. ఆయా వాహనాల ద్వారా వైద్య సిబ్బంది ప్రజలకు సంతృప్తి కరమైన వైద్య సేవలు అందించాయని చెప్పారు.



ఫ్యామిలీ డాక్టర్ వైద్య విధానానికి సంబంధించి తాను స్వయంగా ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకుంటున్నానని, వారి నుంచి అద్భుతమైన స్పందన కనిపిస్తోందని మంత్రి రజనీ తెలిపారు. ఎంబీబీఎస్ డాక్టర్ సహా ఆరుగురు సిబ్బంది నేరుగా ఆయా గ్రామాలకే వెళ్లి వైద్య సేవలు అందించడం చాలా గొప్ప విషయమన్నారు. జగనన్న ఆలోచనల వల్లనే ఇది సాధ్యమైందన్నారు. ఈ వైద్య విధానం ద్వారా ప్రజలకు 67 రకాల మందులు ఉచితంగా అందుతున్నాయని తెలిపారు. 14 రకాల వైద్య పరీక్షలు చేస్తున్నారని చెప్పారు. ఈ వైద్య విధానం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 97,011 మంది బీపీ రోగులు, 66,046 మంది షుగర్ రోగులకు పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేశారని తెలిపారు. వీరి ఆరోగ్యంపై ఇక నుంచి ఫ్యామిలీ వైద్య విధానం ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఈ వైద్య విధానానికి ప్రారంభించే నాటికి మెడికల్ ఆఫీసర్లు 86 శాతం మంది అందుబాటులో ఉండగా.. ప్రస్తుతం 96.5 శాతం మంది అందుబాటులో ఉన్నారని, నిరంతరం నియామకాలు చేపడుతూనే ఉన్నామని, దీనివల్లనే ఇది సాధ్యమైందని వివరించారు. నెలలో రెండుసార్లు ప్రతి వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను సందర్శించేలా చేయడంలో భాగంగా మరికొన్ని కొత్త ఎంఎంయూ వాహనాలను అతి త్వరలో అందుబాటులోకి తీసుకొస్తున్నామని మంత్రి విడదల రజని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు ఎఫ్‌పీసీ యాప్‌ను ప్రభుత్వం అభివృద్ధి చేసిందని తెలిపారు. రాష్ట్ర, జిల్లా స్థాయి కార్యాలయాల కోసం డ్యాష్ బోర్డును కూడా అభివృద్ధి చేశామన్నారు. మెడికల్ ఆఫీసర్లందరికీ స్మార్ట్ ఫోన్లు, ట్యాబ్‌లు అందజేశామన్నారు. ఫ్యామిలీ ఫిజిషియన్ ట్రయల్ రన్‌లో భాగంగా కొన్ని అంశాలు తన దృష్టికి వచ్చాయన్నారు. ఈ విధానం ద్వారా వైద్య సేవలందిస్తున్న సీహెచ్‌సీల్లోని వైద్యులకు రూరల్ సర్వీసు వెసులుబాటువచ్చేలా చూడాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. హెల్త్ క్లినిక్ పరిధిలోని అన్ని గ్రామాలకూ 104 ఎంఎంయూ వాహనం వెళ్లేలా, వైద్యసిబ్బంది సేవలు అందించేలా చూడాలన్నారు. ఈ వైద్యవిధానంలో ప్రతిభ చూపుతున్న వైద్యులకు ప్రోత్సాహకాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

అలాగే వైద్యరంగంలో నియామకాలు నిరంతరం జరిగేలా చూడాలని మంత్రి విడదల రజని ఆదేశించారు. ఇప్పటికే ఈ మేరకు ప్రత్యేక జీవో కూడా జారీ చేసిన విషయాన్ని ప్రస్తావించారు. అనస్తీషియా వైద్యులు ఎక్కడ లేరో చూసి, వెంటనే నియామకాలు చేపట్టాలన్నారు. ప్రతి ఆస్పత్రిలో అనస్తీషియా వైద్యులు ఉండేలా సర్దుబాటుచేయాలని ఆదేశించారు. వ్యవధి ఆధారిత సేవలకు గాను వైద్యులను నియమించుకునే విషయమై జిల్లాల కలెక్టర్లకు విధివిధానాలను పంపాలని (మిగతా 2లో)

## పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు అదనంగా 17 పోలింగ్ కేంద్రాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పట్టభద్రుల శాసనమండలి ఓటరు నమోదుకు సంబంధించి వ్యక్తిగత క్లెయిములు, ముసాయిదా జాబితాపై అభ్యంతరాలను ఈ నెల 23వ తేది నుంచి డిసెంబరు 9వ తేదీ వరకు స్వీకరించవచ్చునని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున పేర్కొన్నారు. బుధవారం ఉదయం కలెక్టర్ తమ చాంబర్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 77 పోలింగ్ స్టేషన్లు ఉండగా ప్రస్తుతం 17 పోలింగ్ స్టేషన్లను అదనంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొత్తగా వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు బి.యల్.ఓ ల ద్వారా పరిశీలించి, ఆన్లైలో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఒకేసారి పెద్ద సంఖ్యలో దరఖస్తులను స్వీకరించరాదన్నారు. వాలంటీర్లు ఓటర్లు నమోదు ప్రక్రియలో పాల్గొనరాదని, వారు పాల్గొన్నట్లు ఫిర్యాదులు అందితే విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని డీఆర్వో కు ఆదేశించారు .అనంతరం పార్టీల ప్రతినిధుల సందేహాలను నివృత్తి చేశారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస మూర్తి , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకు రాలు సుమబాల తదితరులు పాల్గొన్నారు.

## బహుమతులతో జి20 నేతల మనసు దోచేసిన మోదీ



**బాలి:** ఇండొనేషియా బాలిలో జరుగుతోన్న జి-20 సమావేశాల్లో కూటమి దేశాధినేతలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అదిరిపోయే బహుమతులిచ్చారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు శృంగార రస కాంగ్రా మీనియేచర్ పెయింటింగ్‌ను బహుకరించారు. పచ్చని ప్రకృతిలో రాధాకృష్ణులున్న ఈ పెయింటింగ్‌ను హిమాచల్ ప్రదేశ్ కళాకారులు దీన్ని తయారుచేశారు.

బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌కు జగన్మాతను చిత్రించిన వస్త్రాన్ని బహుకరించారు. గుజరాత్ చేనేత కార్మికులు దీన్ని తయారుచేశారు.

ఆస్ట్రేలియా ప్రధాని ఆంతొనీకి ఫితోరా గిరిజన జానపద కళాకృతిని బహుకరించారు. ఆస్ట్రేలియాలోని (మిగతా 2లో)

## పాలిటెక్నిక్‌లో పాలిఫెస్ట్ ప్రారంభించిన మేయర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందించేందుకు పోటీ తత్వం అవసరమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె విశాఖ ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో జరుగుతున్న పోలీ ఫెస్ట్ - 2022 సందర్భంగా కళాశాలలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విద్యార్థులలో నైపుణ్యము అభివృద్ధి పెంపొందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా విధానంలో మార్పు కొరకు అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ టెక్నికల్ విద్యా విధానం ద్వారా ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటున్నాయని తెలిపారు ఇటువంటి ఫెస్ట్ ప్రతి (మిగతా 2లో)

## ప్రేమోన్మాది అఫ్తాబ్ భయంకర జీవితం

ఇటీవల ఢిల్లీలో వెలుగులోకి వచ్చిన ప్రేమోన్మాది అఫ్తాబ్ పూనావాలా అనే ముస్లిం యువకుడు.. నలుగురు హిందూ యువతులతో ప్రేమాయణం సాగించిన తర్వాత ఐదో ప్రేమికురాలిగా శ్రద్ధ వాకర్ అనే ముంబైకి చెందిన మత్స్యకార యువతికి వలవేసి.. వివాహం చేసుకొంటాననే నెపంతో సాంగత్యం నెరపి.. ఆ విషయం ఆమె తల్లిదండ్రులకు తెలిసి వారందుకు అభ్యంతరం పెట్టడంతో.. శ్రద్ధా తో సహా ముంబై నుండి ఢిల్లీకి మకాం మార్చి లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లో ఉంటూ.. దాదాపుగా ఆరు నెలల నుండి ఆమెను నీచాతినీచంగా లైంగిక అకృత్యానికి గురిచేసి.. ఆమె వివాహం చేసుకోమని కోరడంతో.. ఆమెను దారుణాతిదారుణంగా.. అత్యంత కిరాతకంగా.. హేయంగా.. ఆటవికంగా.. హత్య చేసి.. ఆమె మృతదేహాన్ని ఎంతో చాకచక్యంగా 35 ముక్కలు చేసి.. సరికొత్త అత్యుత్తమ 300 లీటర్ల సామర్థ్యం గల బ్రాండెడ్ రిఫ్రిజరేటర్ కొనుగోలు చేసి.. ఆ ముక్కలను అందులో నిల్వ చేసి.. 18 రోజుల పాటు ఢిల్లీ వ్యాప్తంగా పలుప్రాంతాల్లో పారవేయడం జరిగింది, తాజాగా తెలిసిందేంటంటే.. శ్రద్ధా మృతదేహపు ముక్కలు రిఫ్రిజరేటర్‌లో ఉండగానే.. మరో యువతితో ఆ ఇంట్లోనే డేటింగ్ చేశాడు..ఈ సంఘటన పై విశాఖపట్నం పార్లమెంటు జిల్లా కార్యాలయంలో జరిగిన మత్స్యకార సెల్ సమావేశంలో తీవ్రంగా ఖండించడం జరిగింది

జిల్లా మత్స్యకార సెల్ కన్వీనర్ వాసుపల్లి శ్రీహరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జ్ సురాడ రాజు,జిల్లా కార్యదర్శి ఎస్ ధానేశ్వర్ రావు, సోషల్ లీగల్ సెల్ కన్వీనర్ కదిరి రాము, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు ఉమ్మడి సుజాత, తిక్కాడ వరప్రసాద్ పాల్గొన్నారు.

నమ్మించి ఇంత కరంగా హింసించి శద్దాను చంపిన లవ్ జిహాద్ ఉన్మాది అఫ్తాబ్ పూనావాలా ను కఠినాతి కఠినంగా శిక్షించాలని అన్నారు, అన్ని కోణాల్లో విచారణ చేపట్టి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు, ఉన్మాది చేతిలో బలి అయిన శ్రద్ధా కు తగిన న్యాయం జరగక పోతే భారతీయ జనతాపార్టీ మత్స్యకార సెల్ తీవ్రంగా ఆందోళన చేపడుతుందని హెచ్చరించారు, ఈ ఘటనపై భవిష్యత్తులో భారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు, దీనిపై డిల్లీ ప్రభుత్వం బాధ్యత వహించి కుల మతాలకు అతీతంగా చర్యలు చేపట్టాలన్నారు.

## అశ్రునయనాల మధ్య హీరో కృష్ణ అంత్యక్రియలు



సూపర్ స్టార్ కృష్ణ అంత్యక్రియలు ముగిశాయి. జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో మధ్యాహ్నం 3:45 గంటల సమయంలో ఆయనకు అంత్యక్రియలు పూర్తయ్యాయి. కుటుంబ సభ్యులు, అభిమానులు అశ్రునయనాలతో ఆయనకు వీడ్కోలు పలికారు. మహాప్రస్థానంలో కృష్ణకు ప్రభుత్వ లాంఛనాల మధ్య అంత్యక్రియలు జరిగాయి. గౌరవ వందనం అనంతరం పోలీసులు మూడు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపారు.

ఇక ఆయన అంత్యక్రియల్లో ఘట్టమనేని కుటుంబ సభ్యులు, సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. చివరిసారిగా తమ అభిమాన నటుడిని చూసేందుకు వేలాది సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. బుధవారం పద్మాలయ స్టూడియోస్ నుంచి జూబ్లీహిల్స్ (మిగతా 2లో)

## జీవీఎల్ నేతృత్వంలో మహిళామోర్చ సమావేశం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖ పర్యటన సందర్భంగా నరేంద్ర మోడీ ఆదేశానుసారం స్టేట్ మహిళా మోర్చా కు ఒక కార్యక్రమాన్ని నిర్వహించమని చెప్పడం జరిగింది వ్యాపారవేత్తలు ధనికుల ఇళ్లల్లో వాళ్లకి అవసరము లేనిఆట వస్తువులను సేకరించి మురికివాడలలో గ్రామాలలో పేద ప్రజల పిల్లలకు పంపిణీ చేయమని తద్వారా గర్భిణీ స్త్రీలకు పిల్లలకు పౌష్టికాహారం అందేలా అంగన్వాడీ కేంద్రాల ద్వారా మరియు క్రింద స్థాయి ప్రజలకు చేరువుగా సుకన్య పథకాన్ని భేటి పడావో భేటీ బచావో జీవన్ జ్యోతి పౌష్టికాహారానికి సంబంధించి సమాచారాన్ని కింద స్థాయి వరకు తీసుకుని వెళ్లాలని సూచించడం జరిగింది. ఈరోజు మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉమ్మడి సుజాత రాజ్ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నర్సింగ్ రావు గారు మరియు రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి (మిగతా 2లో)

## ఎంవిపి ఇండోర్ స్పోర్ట్స్ ఎరేనా స్టేడియం ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్మార్ట్ సిటీ నిధులతో నిర్మిస్తున్న ఎంవిపి ఇండోర్ స్పోర్ట్స్ ఎరేనా స్టేడియం ఈ నెల చివరి నాటికి ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం చేయాలని జివిఎంసి కమిషనర్ పి రాజబాబు జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 3వ జోన్ పరిధిలోని ఎంవిపి కాలనీ, అప్పుఘర్, శివాజీ పార్కు తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎంవిపి కాలనీలోని ఏఎస్ఆర్ కాలేజీ గ్రౌండ్ వద్ద సుమారు రూ.20 కోట్ల స్మార్ట్ సిటీ నిధులతో నిర్మించిన ఇండోర్ స్టేడియంను పరిశీలించి స్టేడియం పనులు పూర్తైనందున ఈ నెల చివరినాటికి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం అప్పుఘర్ లో సుమారు రూ.56 కోట్ల స్మార్ట్ సిటీ నిధులతో నిర్మాణంలో ఉన్న 25 ఎంఎల్డి ఎస్టిపి ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులు నిర్ణీత సమయానికే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం శివాజీ పార్క్ ను సందర్శించి పార్కింగ్ ప్రదేశం వద్ద ఉన్న ఖాళీ ప్రదేశాలలో గ్రీనరీ పెంపొందించాలని, పార్కులో సందర్శకులకు ఆహ్లాదం కలిగించే విధంగా విద్యుత్తు, త్రాగునీరు, ఫౌంటైన్, సందర్శకులు కూర్చునేందుకు బెంచీలు, పిల్లలు ఆడుకునేందుకు కావలసిన పరికరాలు మొదలైన మౌలిక సదుపాయాలు సమకూర్చాలని పర్యవేక్షక ఇంజనీర్ వేణుగోపాల్ ను ఆదేశించారు. పార్కులో చిన్న చిన్న మార్పులతో, గ్రీనరీ లాంటి పనులు చేయించాలని మొక్కల విభాగం అధికారి ఎం దామోదర రావును ఆదేశించారు. ఉషోదయ జంక్షన్ ప్రాంత ఆర్పీలతో భేటీ అయి తడి-పొడి మరియు ప్రమాదకరమైన చెత్తపై ఏ విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని ఆరా తీశారు. ఆర్పీలు ప్రజలకు తడి-పొడి చెత్త పై ప్రజలకు ఏ విధంగా అవగాహన కల్పించాలో కొన్ని సూచనలు తెలియజేశారు. ప్లానింగ్ కార్యదర్శిలతో వారి వారి పరిధిలో అక్రమ కట్టడాల నిర్మాణాలు జరగకుండా చూడాలని, ఎవరైనా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు



ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ విజయ లక్ష్మి, ఎడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, ఎసిపి వెంకటేశ్వర రావు, ఎఎంఓహెచ్ డాక్టర్ సునీల్ కుమార్, పర్యవేక్షక ఇంజినీర్లు వి. వినయ్ కుమార్, వేణు గోపాల్, కెవిఎస్ రవి, కార్యనిర్వాహక ఇంజినీర్ ప్రసాద్, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్, సహాయక ఇంజినీర్, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, అన్ని విభాగాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

## విజయవంతంగా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం

చెప్పారు. ఆ వైద్యులకు వెనువెంటనే పారితోషికం అందేలా చూడాలన్నారు. డిప్యూటీ సివిల్ సర్జన్లను సివిల్ సర్జన్లుగా, సీఏఎస్‌లను డీసీఏఎస్‌లుగా వెంటనే ప్రమోషన్లు చేపట్టాలని చెప్పారు. 2020 విధుల్లో చేరిన సీఏఎస్ స్పెషలిస్టు డాక్టర్లకు పేస్కేల్ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీహెచ్‌సీల్లో ఖాళీగా ఉన్న 572 స్టాఫ్ నర్సు పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు.

## బహుమతులతో జీ20 నేతల మనసు దోచేసిన మోదీ

ఆదివాసీలను సంప్రదాయ కళలను గుర్తు చేసేలా మోదీ దీన్ని బహుకరించారు.

ఫ్రాన్స్ అధ్యక్షుడు మ్యాక్రాన్‌కు, సింగపూర్ ప్రధాని లీ లూంగ్‌కు, జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్‌కు గుజరాత్ కచ్ నుంచి తెప్పించిన ప్రత్యేకమైన బౌల్ బహుకరించారు.

ఇండొనేషియా అధ్యక్షుడు జోకో విడిడోకు హిమాచల్ ప్రదేశ్ నుంచి తెప్పించిన వెండిగిన్నె బహుకరించారు.

ఇలా ఒక్కో నాయకుడికి ఒక్కో రకంగా భారత సంస్కృతిని, సంప్రదాయాలను, కళలను పరిచయం చేసేలా మోదీ ప్రత్యేకమైన బహుమతులు అందించారు.

జీ20 కూటమిలో అమెరికా, ఆస్రేలియా, కెనడా, సౌదీ అరేబియా, రష్యా, దక్షిణాఫ్రికా, టర్కీ, అర్జెంటైనా, బ్రెజిల్, మెక్సికో, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, బ్రిటన్, చైనా, ఇండొనేషియా, జపాన్, దక్షిణకొరియా, భారత్ ఉన్నాయి. పర్యావరణం, ఆర్థిక రంగం సహా అనేక అంశాల్లో ప్రపంచవ్యాప్తంగా కీలక మార్పులు సంభవిస్తోన్న తరుణంలో శక్తిమంతమైన జీ20 కూటమి అధ్యక్షత బాధ్యతలు భారత్‌కు లభించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## పాలిటెక్నిక్‌లో పాలిఫెస్ట్ ప్రారంభించిన మేయర్

సంవత్సరం ప్రతి కాలేజీ వాళ్ళు నిర్వహిస్తున్నారని దీనివలన విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి ఫీల్ ఉంటుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాధవ్, మాజీ జాయింట్ డైరెక్టర్ ప్రసాద్ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రమణ పెందుర్తి పాలిటెక్నికల్ ఓ ఎస్ డి చంద్రశేఖర్ అనకాపల్లి పాలిటెక్నికల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు చోడవరం ప్రభుత్వ పాలిటెక్నికల్ ఓ ఎస్ డి నాగరాజు పాడేరు పాలిటెక్నికల్ ప్రిన్సిపాల్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## అశ్రునయనాల మధ్య హీరో కృష్ణ అంత్యక్రియలు

మహాప్రస్థానానికి కృష్ణ అంతిమయాత్ర జరిగింది. కాగా ఆదివారం గుండెపోటుతో హైదరాబాద్ ఆస్పత్రిలో చేరిన కృష్ణ చికిత్స పొందుతూ మంగళవారం(నవంబర్ 15న) తుదిశ్వాస విడిచారు. కృష్ణ మరణాన్ని ఇప్పటికి సినీ ఇండస్ట్రీలో పాటు అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు.

## జీవీఎల్ నేతృత్వంలో మహిళామోర్చ సమావేశం

ప్రేమ కుమారి జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు మహిళా మోర్చా ఇన్చార్జ్ దిలీప్ వర్మ ముఖ్య అతిథులుగా పాల్గొని జీవీఎల్ నరసింహారావు దిశ నిర్దేశం ఏ విధంగా చేయాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా కమిటీ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది.

## గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించండి

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** కేజీహెచ్ కు వచ్చే గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ చెప్పారు. మంగళవారం కేజీహెచ్ లోని ట్రైబల్ సెల్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రైబల్ సెల్ కు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. గిరిజన ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని కేజీహెచ్ వైద్యాధికారులకు సూచించారు. అనంతరం గైనిక్ వార్డులో పర్యటించి అక్కడ గిరిజనులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. గిరిజన మహిళలతో మాట్లాడి పూర్తిగా కోరుకునే వరకు కేజీహెచ్ లోనే ఉండి వైద్యం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మైథిలి, ఆర్ ఎం ఓ డాక్టర్ వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

## 19 లోగా మూడు చక్రాల వాహనానికి దరఖాస్తులు సమర్పించాలి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో అర్హులైన శారీరక విభిన్న ప్రతిభావంతులు మూడు చక్రాల మోటారు వాహనం పొందుటకు ఈ నెల 19వ తేదీ లోగా దరఖాస్తు సమర్పించాలని విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల శాఖ సహాయ సంచాలకులు ఎం. కిరణ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధ వారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే ఆన్ లైన్ లో ఈ నెల 15వ తేదీ లోగా వివరాలు సమర్పించిన అభ్యర్థులు సంబంధిత నకలు కాపీలను సంబంధిత ధృవపత్రములను జత పరిచి కలక్టర్ వారి కార్యాలయములో స్పందన విభాగంలో విధిగా 19వ తేదీ సమర్పించాలని ఆయన పేర్కొన్నారు. వివరాలకు కోసం సహాయ సంచాలకుల కార్యాలయ ఫోన్ నెం. 08942-240519 కు సంప్రదించాలని సూచించారు.

## జగనన్న కాలనీలో కబ్జాలు- అధికారులకు ఫిర్యాదు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం పట్టణానికి చెందిన జగనన్న కాలనీల లేఔట్లలో జరుగుతున్న కబ్జాలపై చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. బుధవారం జిల్లా రెవెన్యూ అధికారి జల్లేపల్లి వెంకటరావును కలిసిన, జనసేన పార్టీ జిల్లా నాయకులు వంగల దాలినాయుడు, బంటు శిరీష్, రాజాన రాంబాబు, సిరిపురం గౌరీ శంకర్, మానేపల్లి ప్రవీణ్ తదితరులు మాట్లాడుతూ జనసేన పార్టీ వ్యవస్థాపకులు జనసేనాని కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఇటీవల జగనన్న కాలనీలో సామాజిక తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా గోపాలపురం రహదారిలోని కొత్తవలస సమీపంలో గల జగనన్న కాలనీ లేఅవుట్లలో ఒకరికి కేటాయించి, పట్టా ఇచ్చిన స్థలంలో వేరొకరు వచ్చి దౌర్జన్యంగా రాజకీయ పలుకుబడితో కబ్జా చేసి, పునాదులు తీసి ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. వాటిపై సామాన్యులు రోధిస్తున్నారని తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే జగనన్న కాలనీలలో రోడ్లు, నీరు, విద్యుత్తు తదితర కనీస వసతులు కల్పించాలన్నారు. ఇసుక ఉచితంగా ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా జగనన్న కాలనీలకు కొనుగోలు చేసే భూములు వ్యవహారంలో అవకతవకల ఆరోపణల నేపథ్యంలో వాటిపై దర్యాప్తు చేయించాలని కోరారు. అలాగే సీతానగరం మండలంలోని లచ్చయ్యపేట ఎన్సిఎస్ షుగర్ ఫ్యాక్టరీ రైతుల చెరుకు కొనుగోలుకు సంబంధించి దళారీల వ్యవహారం లేకుండా చూడాలన్నారు. రైతులకు కొనుగోలు కేంద్రాలు పెంచి, చెరకు ఇక్కడే కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ కు వారు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ దీనిపై చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## విలేకరులతో అనుబంధం మరువలేనిది



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ నగరంతో పాటు గ్రామీణ ప్రాంతాలకు చెందిన విలేకరులతో తనకున్న అనుబంధం మరువలేనిదని, విలేకరులకు విద్య, ఆరోగ్య పరంగా అన్ని విధాల తన వంతు సహాయం నిరంతరం ఉంటుందని కాకినాడ జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అన్నారు. విలేకరులతో పాటు వారి కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం పరంగా తనకు తెలియజేస్తే విధానపరంగా ఆదుకునేందుకు కృషి చేస్తానని కలెక్టర్ విలేకరులకు భరోసా కల్పించారు. బుధవారం కాకినాడ ఆర్అండ్బి అతిథి గృహంలో కాకినాడ చిన్న మధ్య తరహా దినపత్రికల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమారాధన, జాతీయ పత్రికా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులుగా వారణాసి సూర్యనారాయణ, డాక్టర్ వైవి పరశురాం, అడపా అప్పారావులను పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ జర్నలిస్టులుగా ఎనలేని సేవలు చేస్తారని కొన్నిసార్లు ప్రాణాలు తెగించి ధైర్య సాహసాలతో విధులు నిర్వర్తిస్తారని అటువంటి విలేకరులను మరువలేమని ఆమె చెప్పారు. జిల్లా అన్ని రంగాల్లో ముందుకు వెళ్తోందని.. ఈసారి పంట అధిక స్థాయిలో దిగుబడి అయిందని, ఇది చాలా మంచి పరిణామమన్నారు. అధిక స్థాయిలో దిగుబడి రావడం రైతులకు ఆనందంగా ఉందని చెప్పారు. విలేకరులకు తన అవసరం వచ్చినప్పుడు సహాయ పడతానని చెప్పారు. అనంతరం కలెక్టర్ కు విలేకరులు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాకినాడ నగరానికి, రూరల్ ప్రాంతానికి చెందిన విలేకరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక వన సమారాధనతో పాటు జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా మూడవరోజు జిల్లా కేంద్ర గ్రంథాలయం కాకినాడ నందు నిర్వహించిన కార్యక్రమానికి కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా)చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం గ్రంథాలయ ఉద్యమకారులను స్మరిస్తూ ఎంతోమంది త్యాగమూర్తులు ఫలితంగా ఈ గ్రంథాలయాలు ఏర్పాటు కాబడ్డాయని, విద్యార్థులంతా గ్రంథాలయాలను ఉపయోగించుకోవడం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆమె హితవు పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న మదిలో మరో కలికితురాయి డిజిటల్ గ్రంథాలయాల ఆవిర్భావం అని,నేడు సాంకేతికత అభివృద్ధి చెందుతున్న తరుణంలో గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆమె తెలిపారు. మొదటిగా 6000 సచివాలయాల్లో డిజిటల్ గ్రంథాలయాలు ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం సంకల్పించిందని త్వరలోనే ఈ సేవలు చదువరులు కు,ప్రజలకు అందుబాటులోకి వస్తాయని ఆమె తెలిపారు విద్యార్థులు సెల్ ఫోన్ పై దృష్టి పెట్టకుండా ప్రతిరోజు గ్రంథాలయాలకు విచ్చేసి పుస్తక పఠనం ద్వారా జ్ఞాన సంపార్జన చేయాలని కోరారు. తల్లితండ్రులు కూడా తమ పిల్లలను గ్రంథాలయాలకు వెళ్లే విధంగా ప్రోత్సహించి గ్రంథాలయాల్లో లభించే పుస్తకాలను చదవడం అలవాటు చేయాలని కోరారు.తదుపరి జిల్లా కేంద్ర గ్రంథాలయం లో అన్ని విభాగాల ను పరిశీలించి విద్యార్థులు కు పోటీపరీక్షలకు హాజరయ్యే నిరుద్యోగులకు అందుతున్న సేవలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.మరో ముఖ్య అతిథి ఏపీడబ్ల్యుఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ వి లక్ష్మణ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాల్లో చిల్డ్రన్ కార్నర్ ఏర్పాటు చేసి పిల్లలకు నీతి కథలు చెప్పి నీతి కథలు చదివించే అలవాటు చేయాలని ,తద్వారా చిన్నతనం నుంచి విద్యార్థులు క్రమశిక్షణతో మంచి అలవాట్లు కలిగి విజ్ఞానాన్ని పెంపొందించుకొనే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు అనంతరం కాకినాడ నగరంలో గల వివిధ పాఠశాల విద్యార్థులకు వకృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఐడియల్ డిగ్రీ కళాశాల చీఫ్ లైబ్రరియన్ చింతపల్లి సుబ్బారావు గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి. ఎల్ ఎస్ ఎస్ వి ప్రసాద్ ,ఉప గ్రంథాలయాధికారి ఆర్ .వెంకటరాము, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాల సంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తుమ్మలపల్లి జయకృష్ణ ,జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది పాఠకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరి రక్షించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పర్యావరణాన్ని రక్షించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలను నాటలని ఏ.పి. టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్అన్నారు.అధికారిక పర్యటనలో భాగముగా విజయవాడ నగరపాలక సంస్థ టిడ్కో గృహ సముదాయాలలో నిర్మితం అవుతున్న హౌసింగు ప్రాజెక్ట్ ను అధికారులు తో పరిశీలించి అక్కడ నిర్మితం అవుతున్న ఎస్ టి పి పనులను పరిశీలించడం జరిగింది. ప్రభుత్వం లబ్ధిదారులు కు హౌస్ లు ఇచే విషయం లో పనులు వేగవంతం చేసి వచ్చే మార్చి నెలకు పూర్తి స్థాయిలో కంప్లీట్ చెయ్యాలని అధికారులు ను ఆదేశించడం ఐనది.తదుపరి మిలినీయం ప్లాంటేషన్ లో భాగం గా పచ్చదనం పర్యావరణ పరిరక్షణ పెంపొందించే దిశగా చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో టిడ్కో చీఫ్ ఇంజనీర్ డైరెక్టర్స్ తో కలిసి పాల్గొనడం జరిగింది.తదుపరి టిడ్కో హౌసింగ్ యొక్క నిర్మాణ పనుల యొక్క ప్రగతిని గూర్చి అధికారులను కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బందిని అడిగి తెలుసుకొవడం జరిగింది.

పలు కాంట్రాక్టింగ్ ఏజెన్సీస్ (హౌసింగ్ మరియు ఇన్ఫ్రా) వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపు పూర్తి సదుపాయాలతో ఇళ్లను నిర్మించి లబ్ధిదారులందరకు ఇళ్ళు అందించే విధముగా కార్యాచరణను రూపొందించాలని తెలియజేయడం జరిగింది. ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు ప్రతి పేద వాడికి సొంత ఇంటి కల నిజం కావటానికి త్వరితంగా పూర్తి చేసి అందించామని కోరడమైనది.ఈకార్యక్రమంలో టిడ్కో చీఫ్ ఇంజనీర్ గోపాల క్రిష్ణారెడ్డి,డైరెక్టర్స్ రాఘవరావు ఇంఛార్జి టిడ్కో సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ చిన్నోడు సుధాకర్,లైసన్ అధికారి విజయకుమార్ బ్యాంకింగ్ ఇంచార్జి ఆనందరావు సి.ఎల్.టి.సి. కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## టిడ్కో గృహాలను అనర్హులకు కేటాయిస్తే ఉద్యమం తప్పదు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం ప్రభుత్వం అనకాపల్లి పట్టణంలోనీ పేదవారి కోసం నిర్మించిన టిడ్కో గృహాలను విశాఖపట్నంలోని వారికి ఇవ్వడం ద్వారా మంత్రి గుడివాడ అమర్నాథ్ ను అనకాపల్లి ప్రజలు క్షమించరని మాజీ శాసనసభ్యుడు నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. బుధవారం స్థానిక గవరపాలెం తన క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.అనకాపల్లి పట్టణంలో ఇల్లు లేని పేదవారు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇక్కడ సత్యనారాయణ పురం, కొండ కొప్పాక, సిరసపల్లి గ్రామాలలో పేదల కోసం నిర్మించిన టిడ్కో గృహాలను గత లబ్ధిదారులను కాదని విశాఖపట్నం సౌత్ నియోజకవర్గం వారికి గుట్టుచప్పు డు కాకుండా ఇచ్చేసారని , ఈ కుంభకోణంలో మంత్రి గుడివాడ అమర్నాథ్ దే ముఖ్య పాత్రని అన్నారు. ఒక్క ఇల్లు ఇతర ప్రాంతాల వారికి ఇచ్చినా రాజీనామా చేస్తానని చెప్పిన మంత్రి గుడివాడ అమర్నాథ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడి సుమారు 1000పైగా టిడ్కో ఇళ్లను విశాఖపట్నంలోని వారికి అమ్ముకున్నారని ఆరోపించారు. తనను ఓట్లు వేసి గెలిపించిన అనకాపల్లి నియోజకవర్గ ప్రజలకు మంత్రి గుడివాడ అమర్నాథ్ తీవ్ర అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఇచ్చిన మాట కు కట్టుబడి ఎంపీ విజయసాయి రెడ్డి, మంత్రి గుడివాడ అమర్నాథ్ లు ఎప్పుడూ రాజీనామా చేస్తారో చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పచ్చికుర రాము, రాష్ట్ర మహిళా విభాగం నాయకులూ కొణతాల రత్న కుమారి, క్లస్టర్ ఇంచార్జి తలారి కాశీ నాయుడు, సైనిక (సత్యనారాయణ), మేడిసెట్టి నూకరాజు, చిద్దిరెడ్డి శ్రీనివాసరావు, సత్య, కర్రి మహా లక్ష్మీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

గురువారం 17-11-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
కార్తీక మాసం

తిథి : బ. అష్టమి ఉ. 07.55
నక్షత్రం : మఖ రా. 09.17
వర్జ్యం : ఉ. 08.06 ల 09.51




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


## 2022 బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ కార్తికేయ- 2-నవంబర్ 20 ఆదివారం సాయంత్రం 6 గం.లకు మీ జీ తెలుగులో

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జీ తెలుగు అంటేనే నాన్‌స్టాప్ ఎంటర్‌టైన్‌మెంట్‌కు కేరాఫ్ అడ్రస్. సరికొత్త సినిమాలు, ఆకట్టుకునే సీరియల్స్‌తో ప్రతీవారం తెలుగు లోగిళ్లలో వినోదాన్ని అందిస్తూనే ఉంది. ఇప్పటికే ఎన్నో అద్భుతమైన సూపర్‌హిట్ సినిమాల్ని అందించిన జీ తెలుగు ఈ ఏడాదిలో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన కార్తికేయ 2ని ప్రసారం చేయబోతోంది.

మైథలాజికల్ యాక్షన్ అడ్వెంచర్ మూవీగా రూపొందిన కార్తికేయ- 2 ఈ ఆదివారం, అంటే నవంబరు 20, 2022 సాయంత్రం 6 గం.లకు జీ తెలుగులో ప్రసారం కానుంది

ఎప్పటిలాగే ఈసినిమా ప్రమోషన్స్ కూడా తనదైన శైలిలో చేస్తుంది మన జీ తెలుగు ఇందులో భాగంగా ఖమ్మం లోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్ లోదాదాపు 2000 లకు పైగా స్టూడెంట్స్ తోమానవహారంగా ఏర్పడి అతిపెద్ద శ్రీ కృష్ణుడి బొమ్మను సృష్టించారు. ఇందులో హీరోగా నిఖిల్ సిద్ధార్థ్, హీరోయిన్‌గా అనుపమ పరమేశ్వరన్ నటించారు. ఇతర పాత్రల్లో అనుపమ్ ఖేర్, శ్రీనివాసరెడ్డి, హర్ష, ఆదిత్య మీనన్ మెప్పించారు.

## రీ సర్వే వేగంగా పూర్తి చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో జరుగుతున్న రీసర్వేని వేగంగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం అచ్చుతాపురం మండలం నునపర్తి, జిపి అగ్రహారం గ్రామాలలో జరుగుతున్న రీసర్వే ని ఆమె తనిఖీ చేశారు. సర్వే కొలతలు కచ్చితంగా ఉండాలని, రీ సర్వే మూలంగా వచ్చే లాభాలను రైతులకు తెలియ జేయాలన్నారు. చిన్న పొరపాటుకు కూడా ఆస్కారం ఈయకుండా పూర్తి కచ్చితత్వంతో ఉండాలన్నారు. ఈ పర్యటనలో తాసిల్దార్ శ్రీనివాసరావు, డి ఎల్ పి ఓ ఎస్.ఎస్.ఎన్ మూర్తి, ఎంపీడీవో విజయలక్ష్మి, ఈవోపీఆర్డి రాధిక, అమ్మాజీ ఈశ్వరరావు రెవెన్యూ, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

## 9 వార్డులో గడపగడపకి మన ప్రభుత్వం



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 9వ వార్డు పరిధిలో క్రాంతి నగర్ కొండవల ప్రాంతంలో స్థానిక కార్పొరేటర్ కోరుకొండ వెంకటరత్న స్వాతి దాస్ ఆధ్వర్యంలో గడపగడపకి మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి పేదవాడికి విద్యా వైద్య ఆరోగ్యంతో పాటు పక్కా గృహాలు ఉండాలనేటువంటి దృఢ సంకల్పంతో పేదలందరికీ ఇళ్లు పథకం ద్వారా అర్హత ఉన్న ప్రతి పేదవాడికి స్థలంతో పాటు ఇల్లు కట్టుకునేందుకు 1,80,000 ఇస్తున్నారని సుమారుగా విశాఖ తూర్పు నియోజకవర్గం లోని 27 వేల మందికి పేదలందరికీ ఇల్లు ద్వారా పక్కా గృహాలను మంజూరు చేశారని అన్నారు ఎవరికైనా అర్హత ఉండి ఇల్లు రాకపోతే ప్రతి ఒక్కరికి ఇల్లు ఇప్పించే బాధ్యత మాపై ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఆర్పీలు, జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖ సమాచారమ్

గురువారం 17-11-2022


## మనస్సు

అన్ని రోగాలకూ కారణమూ "మనస్సే", విరుగుడూ "మనస్సే"

"జపాన్ శాస్త్ర వేత్తలు చేసిన వివిధ ప్రయోగాలలో ఆశ్చర్యకర విషయాలు వెలుగు చూశాయి. ఇంత కాలం మనం "గుడ్డి"గా నమ్ముతున్న అనేక ఆరోగ్య సమస్యలకు మూలాలు మనం తీసుకునే ఆహారం లో లేవని,కాదు.

"మనం జీవించే విధానం లోనే ఉన్నాయని",

మనసును హాయిగా ఉంచు కున్న వారికి ఏ రోగాలు రావని వారు తేల్చి చెబు తున్నారు. అమెరికాలో జరిగిన మరో సర్వేలో కూడా మనసు బాగున్న వారు ఎక్కువ కాలం జీవిస్తున్నారని తేల్చారు. మనసు కలత బారితే లేని పోని ఆలోచనలు చోటు చేసుకుని వాటి నుంచి బైటపడ డానికి "బలహీనతలు" పెంచు కోవడం, వాటికి బానిసలై "దురలవాట్ల" పాలై పోవడం వంటివి చేస్తున్నారని వారు తేల్చారు.

ఇటీవల కాలంలో ప్రపంచ వ్యాప్తంగా డాక్టర్లు కీలక రోగాలకు మందులు ఇవ్వడం తగ్గించి, "జీవన శైలిని" సరిదిద్దే పనిలో పడ్డారు.

అందుకే డయాబిటిక్, బిపి వంటి నిరంతర అనారోగ్యకర అంశాలకు డాక్టర్లు ట్రీట్ మెంట్ ఇచ్చే పద్ధతి మార్చు కున్నారు.

ఇది వరకు తిన కూడదు అన్న అనే డాక్టర్లే, అన్ని రకాల ఆహారాన్ని నిరభ్యంతరంగా తిన మంటున్నారు.

పొద్దుటే వాకింగ్ వెళ్ళే వారు ప్రశాంతమైన మూడ్‌లో ఉండాలని అందు కోసం నచ్చిన పాటలు విన మంటున్నారు.

ఏం చేస్తే ఉత్సాహంగా అనిపిస్తుందో అది చేయ మంటున్నారు. కొందరు వాకింగ్ ఇష్టపడితే, మరి కొందరు జిమ్‌కు వెళ్ళాలను కుంటారు. ఇంకొందరు బ్రిస్క్‌వాక్ చేయాలనుకుంటే, ఇంకొందరు స్టెయిర్ కేస్ వాక్ చేయాలను కుంటుంటారు. అందుకని డాక్టర్లు పేషెంట్ల ఇష్టానికే విడిచి పెట్టి ఎంతో కొంత వ్యాయామం మాత్రం చేయ మని సూచిస్తున్నారు.

ఒక్క సారిగా వీరి వైఖరి ఇలా మారి పోడానికి కారణం సరికొత్త అధ్యయనాలలో వెలుగు చూస్తున్న అంశాలే కారణం.

ఇలా వెల్లడైన అనేక పరి శోధనల ఫలితాలలో జపాన్ శాస్త్రవేత్తల పరిశోధన, అధ్యయనం సరికొత్తది. దీనిలో పాల్గొన్న సైంటిస్టులు ఏం చెబు తున్నారో మనస్సు పెట్టి చూద్దాం.

"మానసిక ఒత్తిడి" వల్ల గ్యాస్ ::

కడుపులో గ్యాస్ సమస్యను వాయువు అంటారు. ఇది రావ డానికి, ముదర డానికి కారణం ఆహార లోపాల వల్ల కాదట, మానసిక ఒత్తిడి వల్లే ఎక్కువ వస్తుంది.

"ఆవేశ కావేశాల" వల్లే అధిక రక్తపోటు ::

ఉప్పు ఎక్కువగా తినే వారి కంటే ఆవేశ కావేశాలను అదుపులో పెట్టుకోని వారిలోనే అధిక రక్తపోటు ఎక్కువట!.

"అతి బద్ధకం" వల్ల చెడు కొలెస్టరాల్ ::

కొవ్వు పదార్థాలు తినేవారిలో కంటే అతిబద్ధకం వలన కొవ్వు పెరిగిన వారిలోనే చెడు కొలెస్టరాల్ ఎక్కువట!

"మధుమేహం" సమస్య: తీపి పదార్థాలు అధికంగా తినే వారిలో కంటే, "అధిక స్వార్థం", "మొండితనం" ఉన్నవారి లోనే ఎక్కువట.

"అతి విచారం" వల్ల ఆస్మా ::

ఊపిరి తిత్తులకు గాలి అందక పోవడం కంటే, అతివిచారం వల్లనే ఊపిరి తిత్తులలో మార్పులు వచ్చి ఆస్మా వస్తుందట...

"ప్రశాంతత" లేక గుండె జబ్బులు ::

ధమనుల్లో రక్తం ప్రసరణ లోపాల కంటే ప్రశాంతత లోపించడం వల్లనే గుండె కొట్టు కోవడంలో మార్పులు వస్తున్నాయట,అందువల్ల మనిషికి గుండెజబ్బులు వస్తున్నాయట.

మొత్తం మీద శరీరంలో వచ్చే సర్వ రోగాలకు లిమూల కారణాలులి తరచి చూస్తే ఆహార అలవాట్ల వల్లకాదని లైఫ్ స్టయిల్ సంబంధ మైన వేనని తెలుస్తోంది. అందుకు వారు వివిధ కారణాలను చూపించారు.వారి అధ్యయనం ప్రకారం.

50% ఆధ్యాత్మికత లోపంవల్ల, 25% మానసిక కారణాల వల్ల, 15% సామాజిక, స్నేహబాంధవ్యాల లోపం వల్ల 10% శారీరక కారణాల వల్ల...

రోగాలు వస్తున్నాయి. అందువల్ల కడుపు మాడ్చుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆరాటపడేకన్నా, జీవన శైలిని మార్చుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మేలని జపాన్ సైంటిస్టులు అంటున్నారు.

వీరి సూచనల ప్రకారం మనం ఆరోగ్యంగా ఉండా లంటే స్వార్థం, కోపం, ద్వేషం, శత్రుత్వం, ఆవేశం, అసూయ, మొండితనం, బద్ధకం, ఇగో, విచారం, పైన చెప్పబడిన వ్యతిరేక భావాలను మన నుండి వదిలించు కోవాలి.

కారుణ్యం, త్యాగం, శాంతం, క్షమ, నిస్వార్థం, స్నేహభావం, సేవాభావం, కృతజ్ఞత, హాస్య ప్రియత్వం, సంతోషం, సానుకుల దృక్పథం పెంచు కోవాలి.

ఆలోచించండి- ఆచరించండి

సర్వేజనా సుఖినో భవంతు.

## సీఎంను కలిసిన పీలా నాగవెంకటలక్ష్మి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం ఉత్తర అసెంబ్లీ నియోజకవర్గ నాయకురాలు, విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పీలా నాగ వెంకటలక్ష్మి కలిశారు. విశాఖపట్నం అమరావతి నుండి అందిన సమాచారం ప్రకారం, వైఎస్ఆర్‌సిపి విశాఖపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు, ఉత్తర అసెంబ్లీ నియోజకవర్గ మహిళా పోరాట నాయకు రాలు లీలానాగ్ బంకట లక్ష్మి గత రోజు తాడేపల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలుసుకుని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ పనితీరు బాగుంటుంది! విశాఖపట్నం పార్ల మెంట్ నియోజకవర్గంలోని 4 స్థానా ల్లోనూ పార్టీ విజయం సాధిస్తుంది. ఈ సందర్భంగా వెంకటలక్ష్మిని ముఖ్య మంత్రి ఆశీర్వదించారు.

## గడప వద్దకే సంక్షేమ ఫలాలు



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** సీఎం జగన్ పాలనలో పేదల గడప వద్దకే సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు చోడవరం శాసనసభ్యులు శ్రీకరణం ధర్మశ్రీ అన్నారు.

ఈరోజు చోడవరం మండలం గజపతినగరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలును వివరించి ప్రజా సమస్యలపై ఆరా తీశారు.

మూడేళ్ళ పాలనలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందచేశారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన అందిస్తూ, పేదింటి పెద్దకొడుకుగా నిలిచారన్నారు.. గ్రామ సచివాలయాల ద్వారా పారదర్శకంగా, అవినీతి లేనివిధంగా పథకాలును అందిస్తున్నారని, ఈ పథకాలు నుమరింత సమర్థవంతంగా, పటిష్టంగా అమలు చేసేందుకు, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుంచి మంచి సలహాలు, సూచనలకోసం జగనన్న నన్ను మీ దగ్గరికి పంపారని ధర్మ శ్రీ ప్రజలకు వివరించారు.

అర్హత ఉండి సాంకేతిక, ఇతరత్రా కారణాల వల్ల సంక్షేమ పథకాలు రానివారికి పథకాలు వర్తింపచేయాలని సంబంధిత శాఖాధికారు లను ఈ సందర్భంగా ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతే జగన్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. నిరుపేదలకు సంక్షేమ పథకాలు అర్హులైన వారి ఇంటికే సంక్షేమ ఫలాలను జగన్ ప్రభుత్వం అందిస్తోందన్నారు.

ఈ పథకాలతో పేదల ముఖాలలో చిరునవ్వులు చిందుతున్నాయన్నారు. భవిష్యత్ రోజుల్లో కూడా సీఎం జగన్‌ను ఆశీర్వదించాలని ధర్మశ్రీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో పాటు సచివాలయం, సిబ్బంది.. వాలంటీర్లు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 87వ పరిధిలో గల గడపగడప మన ప్రభుత్వం లో భాగంగా వడ్లపూడి సచివాలయం 1 మరియు ఎరుకలవిది సచివాలయం పరిధిలోని సుమారుగా 40 లక్షల వ్యయామంతో అభివృద్ధి పనులుగాను శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి , వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్ లు కలసి వారి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయం కు సుమారు 20లక్షలు నిధులువిడుదల చేసి గడపకు గడపకు కార్యక్రమంలో వచ్చిన సమస్య లను పరిష్కరించేటట్లు కలెక్టర్ సమక్షంలో పనులు పూర్తియ్యేటట్టులు చూస్తారని అని అన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలందరికీ పూర్తిగా వినియోగపడేటట్లు చేసినందుకు ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు లక్ష్మీపురం ఎలిమెంటరీ స్కూల్ ప్రహరి గోడ-13.41 లక్షలు. లక్ష్మీపురం కాలనీలో డ్రైన్స్ కల్వర్టులు-6.56 లక్షలు అప్పి కొండ కాలనీ డ్రైన్స్, కల్వర్టులు-6.95 లక్షలు. కణితి అంబేద్కర్ కాలనీలో డ్రమ్ముల్వర్సు-4.34 లక్షలు నిధులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 87 వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు వార్డ్ ఇంచార్జ్ కోమటి శ్రీనివాస్, ప్రగడవేణుబాబు, ముద్దపు దామోదర్, బోడ్డ గోవిందా, దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరాజులు, వడ్లపూడి ఈశ్వరరావు, సిరపు పాపారావు, బి తిలక రాజు, హరీష్ వర్మ, ఆడారి శ్రీను, జెర్రి పోతుల ఈశ్వరరావు, కోమటి రమాదేవి, ఎస్ పార్వతి,కాంద్రేగుల కనక, జే విజయ్ కుమార్, సీతారామరాజు, ఈఈ ప్రసాద్ బాబు, ఏఈ తులసి, జీఎంసి సిబ్బంది సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోది విజయాలు

ఏ దేశ ప్రభుత్వమైనా మొదట చేయాల్సింది తమ దేశ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం గావించడం,రుణ విముక్తి గావించడం,దేశ జి.డి.పిని పెంచుకోవడం, అంతర్జాతీయ స్థాయిలో తన దేశాన్ని నిలదొక్కుకునే విధంగా చేయడం,ఇంటా,బయట శత్రువులను అణచి వేయడం, సైనికపాటవాన్ని ,పటాలాన్ని పెంచుకోవడం మరియు అత్యాధునిక ఆయుధాలను సమకూర్చుకో వడం.

ఈ విషయాలలో నరేంద్ర మోదీ రాకపూర్వం భారత్ యెలా ఉండింది వచ్చాక ప్రస్తుతం ఎలా వుంది?అని బేరీజు వేసుకున్నప్పుడే అతడి పాలనా దక్షత దేశ ప్రజలకు అర్థమవుతుంది.వారు 2014 మే 26 వ తేదీన మన్మోహన్ సింగ్ నుండి 14 వ భారతదేశ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు.

మన్మోహన్ సింగ్ నేతృత్వములోనున్న యూ.పి.ఏ ప్రభుత్వ హయాములో అగస్టు,29,2013 నఈ దేశ మీడియా ఒక సంచలన వార్త ప్రచురించింది.

అది అంతర్జాతీయ స్థాయిలో మన భారతదేశ ప్రతిష్టను దిగజార్చింది.అదేమంటే అప్పటి కేంద్ర ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి ఆనంద్ శర్మ దేశములోని 5 లక్షల 57 వేల కిలోల బంగారములో 5 లక్షల కిలోల బంగారాన్ని తీసివేయాలని నిర్ణయిం చింది. అంటే 90% గోల్డ్ కార్పస్ ను తనఖా పెట్టాలని నిర్ణయించిందన్న మాట.ఈ వార్త మన దేశ ఆర్థిక పరిస్థితి యెంత క్లిష్ట స్థితిలో ఉందో చెప్పకనే చెబుతుంది.ఆర్థిక నిపుణుడని సర్టిఫికేటు పొందిన మన్మోహన్ సింగ్ పది సంవత్సరాల పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థను యెంత దిగజార్చారో తెలుస్తుంది.

అప్పుడు మనదేశ గోల్డ్ కార్పస్ నిల్వలు కేవలం 5 లక్షల 57 వేల కిలోలు మాత్రమే .అప్పుడు పది గ్రాముల బంగారం ధర రూ.27,750లు. అంటే,మొత్తం బంగారం విలువ రూ.1.38 లక్షల కోట్లు.

ఈ వార్త ప్రచురించ బడ్డాక దేశప్రజలు అగ్రాహోదగ్రులై,అభద్రతకు గురై ఒత్తిడికి లోనయ్యారు.అప్పుడు వాణిజ్య శాఖా మాత్యులు ఆనంద్ శర్మ తన ప్రతిపాదనను ఉపసంహరించుకొని తన అభిప్రాయాన్ని మీడియా తప్పుగా ప్రచురించిందని,సవరణ వివరణనిచ్చారు.

ఆ తరువాత రెండు,మూడు సంఘటనలతో భారతదేశ ఆర్థిక వ్యవస్థ కుదేలయింది. అంతర్జాతీయంగా భారతదేశ పరువు పోతుందని బంగారాన్ని కుదువబెట్టే చర్యను మానుకొన్నారు.

మరి ఆర్థిక దుస్థితినుండి బయట పడడానికి మన్మోహన్ సింగ్ నేతృత్వములోని యూ.పి.ఏ. ప్రభుత్వము చేసిన పని అప్పు చేయడం.అదే,విదేశీ కరెన్సీ,నాన్ రెసిడెంట్ డిపాసిట్ ద్వారా 25బిలియన్ల రుణాలుం32.32 బిలియన్ల (రూ2.23లక్షల కోట్లు)రుణం తీసుకొంది.

మోదీ అధికారములోకి వచ్చేనాటికి 5 లక్షల 57 వేల కిలోల బంగారము మరియు 2.23 లక్షల కోట్ల రుణమున్నది.

ఆ రుణాన్ని వడ్డీతో సహా మోదీ ప్రభుత్వం చెల్లించింది.

బంగారం నిల్వలను 5.57 టన్నులనుండి 148 టన్నులకు పెంచారు.

30 వ జూన్ 2021 నాటికి దేశంలో బంగారం నిల్వలు 705 టన్నులయ్యాయి.

తమ కాంగ్రెస్ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ హయాములో జరిగిన దివాలాకోరు ఆర్థిక వ్యవస్థను కప్పిపుచ్చి రాహుల్ గాంధీ కాంగ్రేస్ మరియు కమ్యూనిస్టు పార్టీలకు వత్తాసు పలికే Lutyens media సైకోఫాంటిక్ జర్నలిస్టులు ప్రధాని నరేంద్ర మోదీ దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేస్తున్నారని నిరంతరం దుఃఖం నటిస్తున్నారు.

1. అప్పటి ఆర్‌బిఐ గవర్నర్ రఘురామ్ రాజన్ యొక్క ఈ ఒప్పుకోలు చదవండి.

2. మోదీ ప్రభుత్వం ఆ రుణాన్ని తిరిగి చెల్లించింది.

కాంగ్రెస్, కమ్యూనిస్టు మున్నగు పార్టీల తప్పుడు ప్రచారాలను తెలుసుకొని అర్థం చేసుకోండి.

కావున దేశ ప్రయోజనాల దృష్ట్యా మేలుకోండి.

స్వతంత్ర భారత చరిత్రలో ఇప్పటి వరకు యెవరూ చేయలేని పనిని నరేంద్ర మోదీ ఈ 7 ఏళ్లలో చేశారు.

తొలి విజయం:మన దేశాన్ని 200 ఏళ్ల పాటు బానిసలుగా మార్చిన బ్రిటన్ దేశములో జరిగిన 53 కామన్ వెల్త్ దేశాల సమావేశంలో నరేంద్ర మోదీగారు జనరల్ ప్రెసిడెంట్ అయ్యాడు.దీనికి ప్రతి భారతీయుడు గర్వించాలి.మరియు అతడి వక్షస్థలం విశాలం కావాలి.

రెండవ విజయం: యుఎన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌లో భారత్‌కు భారీ విజయం లభించింది, అందు సభ్యుడగుటకు 97 ఓట్లు అవసరం,కాగా మనకు 188 ఓట్లు వచ్చాయి.ఇది చూశాక ,భారత ప్రజలు నరేంద్ర మోదీ విదేశాలకు ఎందుకు వెళ్ళాడని ఇంకా అడుగుతారా?

మూడవ విజయం:ప్రపంచంలోని 25 అత్యంత శక్తివంతమైన దేశాల జాబితా విడుదలైంది.అందు భారత్ ఉండడం,పాకిస్తాన్ లేకపోవడం గర్వం కాదంటారా?

నాల్గవ విజయం:మన జీఎస్టీ నెలవారీ పన్ను వసూళ్లు 1 లక్ష కోట్లకు చేరుకొంది.ఇది రైల్వే ప్లాటుఫామ్ పైన టీ అమ్మిన నరేంద్రమోదీ ఆర్థశాస్త్ర పరిమళం కాదా?

ఐదవ విజయం:నూతన సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటులో అమెరికా మరియు జపాన్‌లను వెనక్కి నెట్టి భారతదేశం రెండవ స్థానానికి చేరుకుంది.

ఆరవ విజయం:2017-18లో సౌరశక్తి ఉత్పత్తి రెండింతలయింది.దీన్ని చూసి చైనా, అమెరికాలు కంగుతిన్నాయి.

ఏడవ విజయం:ఆకాశాన్నంటుతున్న భారతదేశ జి.డి.పిని చూడండి.మన దేశ జి.డి.పి 8.2% కాగా,చైనాది 6.7% మరియు అమెరికాది 4.2%. నరేంద్రుడు విదేశాలకు ఎందుకు వెళ్ళాడో ఇప్పుడు భారతీయులకు అర్థమై యుండాలి.

ఎనిమిదవ విజయం:భూమి,జలము మరియు ఆకాశం అనే మూడు ప్రాంతాల నుండి సూపర్ సోనిక్ క్షిపణులను ప్రయోగించిన మొదటి దేశం మన భారతదేశం.ఇది రాజరాజనరేంద్రుని యుగం.

తొమ్మిదవ విజయం:70 ఏళ్లలో పాకిస్థాన్ పేదరికాన్ని ఎప్పుడూ చవి చూడలేదు, కానీ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక దొంగనోట్ల రద్దుతో , పాకిస్తాన్ దరిద్రంగా మారింది.

పదో విజయం: 2014లో కాంగ్రెస్ రక్షణ మంత్రి ఎ.కె.ఆంథోనీ దేశం ఆర్థిక దుస్థితిలో ఉందని, మనము రాఫెల్, చిన్న జెట్ కూడా కొనలేని స్థితిలో ఉన్నామని అన్నారు.కాని నరేంద్రుడి హయాములో,

రాఫెల్ డీల్ కుదిరింది.ఎస్-400 కూడా తీసుకుంటోంది.

మరి కాంగ్రెస్ హయాంలో దేశ సొమ్ము ఎక్కడికి పోయింది?

పదకొండవ విజయం:సైన్యం బుల్లెట్ ప్రూఫ్ స్కార్పియో యొక్క రక్షణ కవచాన్ని పొందగలిగింది.

జమ్మూ కాశ్మీర్‌లో సైన్యానికి 2500 బుల్లెట్ ప్రూఫ్ స్కార్పియోలు అందించబడ్డాయి.

పండ్రెండవ విజయము:ఈ 4 సంవత్సరాలలో భారతదేశములో యెంత అభివృద్ధి జరిగిందో నేను మీకు చెబుతాను.

ఆర్థిక వ్యవస్థలో ఫ్రాన్స్‌ను వెనక్కి నెట్టి భారత్ 6 వ స్థానానికి చేరుకుంది.

పదమూడవ విజయం:ఆటోమోబైల్ రంగములో జర్మన్ ను వెనక్కి నెట్టి భారత్ 4 వ స్థానంలో నిలిచింది.

పద్నాలుగో విజయం:విద్యుత్ ఉత్పత్తిలో రష్యా వెనుకబడి పోగా,భారత్ 3వ స్థానంలో నిలిచింది.

పదిహేనవ విజయం వస్త్ర ఉత్పత్తిలో ఇటలీని అధిగమించి,భారత్ రెండవ స్థానానికి చేరుకుంది.

పదహారవ విజయం:మొబైల్ ఉత్పత్తిలో వియత్నాం వెనుకబడి పోగా,భారత్ రెండవ స్థానంలో నిలిచింది.

పదిహేడవ విజయం: ఉక్కు ఉత్పత్తిలో జపాన్‌ను అధిగమించి భారత్ రెండవ స్థానానికి చేరుకుంది.

పద్దెనిమిదవ విజయం:చక్కెర ఉత్పత్తిలో బ్రెజిల్‌ను అధిగమించి భారత్ నెంబర్ వన్ గా నిలిచింది.

పంతొమ్మిదవ విజయం:శ్రీ రామమందిరం, ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్, CAA.NRC మరియు యువతులకు వివాహ వయస్సు 18 నుండి 21 సంవత్సరాలకు బిల్లులను ప్రవేశపెట్టి విజయాన్ని సాధించారు.యూనిఫాం సివిల్ కోడ్, జనాభా నియంత్రణ చట్టములు చేయుటకు అడుగులు పడుతున్నాయి.

ఇరువదవ విజయం:గాఢ నిద్రలోనున్న హిందువులలో, జాతీయవాదాన్ని మేల్కొల్పారు. ప్రపంచం మొత్తం మీద 125 కోట్ల మంది ఉన్న హిందువులకు తమకంటూ ఒక్క దేశం కూడా లేదనే విషయం చెప్పగలిగారు.

దీన్నే నరేంద్ర మోదీ యుగం అంటారు.

మోదీ ప్రభుత్వంలో ఉగ్రవాదులు కాశ్మీర్ లోయల నుంచి తుడిచిపెట్టుకుపోతున్నారు.

లష్కరే తోయిబా ఉగ్రవాది నవేద్ వట్ హతమయ్యాడు.

హిజ్బుల్‌కు చెందిన ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు.

8 నెలల్లో, 72 మందిని హురాన్ సమీపంలో, 230 మంది ఉగ్రవాదులను నరకానికి పంపారు.

కాంగ్రేసు పార్టీ ఉగ్రవాదులను చూచి భయందోళనలకు గురికాగా,నరేంద్ర సింగమును చూచి ఉగ్రవాదులు భయాందోళనలకు గురవుతున్నారు.

కాంగ్రేసు హయాములో భారత సైన్యం ఉగ్రవాదులకు భయపడగా,నరేంద్రుని పాలనలో, ఉగ్రవాదుల దాడి కొరకు సైన్యం విజృంభిస్తున్నది.

తమ అవినీతి వ్యూహాలు ఫలించలేకపో తున్నాయని, కాంగ్రేస్, కమ్యూనిస్టులు., తృణమూల్, టి.ఆర్.ఎస్.యు, సమాజ్ వాది,బహుజనసమాజ్, యం.ఐ.యం మున్నగునవన్ని, నరేంద్రుడనే అభిమన్యుడిని చంపాలని అనగా 2024 సార్వత్రిక ఎన్నికలలో ఓడించేందుకు పద్మవ్యూహం పన్నుతున్నారు.రోజురోజుకు నరేంద్రమోదీజీకి పెరుగుతున్న కీర్తిప్రతిష్టలను చూసి ప్రతిపక్ష పార్టీలన్ని కంగు తింటున్నాయి.కానీ ఆ అవినీతిపర పార్టీలు మోదీని ఏం చేయలేవు.ద్వాపర యుగములో అభిమన్యుడు పద్మవ్యూహాన్ని ఛేదించడం తల్లి గర్భంలో యున్నప్పుడు గ్రహించాడు.ఈ మోడి రూప అభిమన్యుడు పద్మవ్యూహాన్ని ప్రవేశించి,తిరిగి ఛేదించుకొని రాగల విద్యలను భరతమాత ఒడిలో నేర్చుకొన్నాడు.ఆమె అజేయురాలు, తన పుత్రుడైన నరేంద్రుడిని అజేయుడగుటకు ఆశీర్వదిస్తున్నది.

2024లో భరతమాత పుత్రుడిని గతంలోకంటె భారీ మెజారిటీతో గెలిపించేలా ఈరోజు మనమందరం ఒక తీర్మానం చేద్దాం, ఆ సంఖ్య ఎవరూ చేరుకోలేని విధంగా గిన్నిస్ బుక్‌లో నమోదవ్వాలి.

2024లో నరేంద్రుడిని తిరిగి భారత ప్రధానిని చేయవలయునని భారత ప్రజలందరికి నమస్కరిస్తున్నాను.

### "పత్రికా దినోత్సవం"

దిన పత్రికలు
సమాజ దర్పణాలు,
సమాజ హితాలు
మానవ మనుగడ కు
దోహద కారకాలు.
సామాజిక, సాంస్కృతిక,
రాజకీయ, విద్య, వైద్యం,
సాంకేతిక, ఆర్థిక, పారిశ్రామిక,
ఏ రంగా నికయినా పత్రికల,
పాత్రికేయుల పాత్ర కీలకం,
అభినంద నీయం.
పత్రికలు లేని సమాజం
శూన్యం, అంధకార బంధురం.
పత్రిక లు ప్రగతి రథ చక్రాలు.
సమాజ గతిని మారుస్తూ, చరిత్ర
గతాన్ని గుర్తు చేస్తూ
మానవ మనుగడకు
వాటి ప్రమేయం
అత్యంత ఆవశ్యం.
అనుదినం దిన పత్రిక
పఠనం చాలా మంది
నిత్య కృత్యం.
కానీ నేడు కొన్ని
దిన పత్రికలు
రాజకీయ పార్టీల
కొమ్ము కాయడం
అనర్థ దాయకం.
ప్రజలలో చైతన్యం
పెరిగింది.
ఏది ఏమైనా
ఇలాంటి పరిణామం
వాటి మనుగడ కే
ప్రమాదం - ప్రస్నార్థకం.

డాక్టర్ నండూరి రామకృష్ణ


చోడవరంసిటీ లిమిట్స్ లో ఉన్న సైట్లు
గజాలు గజంరేటు ఫేసింగ్ రోడ్డు
150 గజాలు 20,000 ఉత్తరం
147 గజాలు 13500 దక్షిణం
166 గజాలు 19000 ఉత్తరం cc
166 గజాలు 16500 దక్షిణం cc
260 గజాలు 18500 ఉత్తరం cc
480 గజాలు 16000 ఉత్తరం cc
కాంప్లెక్స్ కి 1 km దూరంలో సైట్లు
47 సెంట్లు సెంటు 90000(రైతు వద్ద
ప్రియమైన కస్టమర్ మీకు చిన్న విన్నపం
ఈ మెసేజ్ మీరు చూడండి మీకు సరిపడా
ఉంటే సెలెక్ట్ చేసుకోండి లేదా మీ
శ్రేయోభిలాషులకు పంపించండి
భూమిపై పెట్టుబడి తరతరాలు రాబడి
⭐ పిల్లల భవిష్యత్తు బంగారు బాట ⭐
BVR 8143122188

🙏 శుభోదయం 🙏
SDGB కన్సల్టెన్సీ విజిట్ చేసి ఉన్న సైట్
రైతు వద్ద ఉన్న భూమి 1 ఎకరా 5 సెంట్లు
మామిడి తోట ఊరికి దగ్గరగా
తూర్పు CC రోడ్ ఫేసింగ్
పడమట మట్టి రోడ్డు
మెయిన్100 ఫీట్ రోడ్డు కి 1km మాత్రమే
కేవలం సెంటు 42,000 మాత్రమే

ఈ సైట్ కి అతి దగ్గరలో ఉన్న డెవలప్మెంట్స్
⭐⭐⭐⭐⭐⭐⭐
నర్సీపట్నం వడ్డాది 100ఫీట్ రోడ్డు వర్క్
జరుగుతుంది( ఈరోజే మీరు చెక్ చేయండి
DRD ప్రాజెక్టుకి ఫోర్ లైన్స్ అడ్రస్ రెడీగా ఉన్నాయి
కృషి విజ్ఞాన్ కేంద్రం వంద పడకల హాస్పిటల్స్
కాలేజీలు నిమిత్తం గవర్నమెంట్ 100 నుంచి 200
ఎకరాలు తీసుకోవడం జరిగింది

BVR మూర్తి
8143122188
విశాఖ డిస్ట్రిక్ట్ To అనకాపల్లి డిస్ట్రిక్ట్

శ్రీ దుర్గా గంగా భవాని
రియల్ ఎస్టేట్ &కన్సల్టెన్సీ

👉అగ్రికల్చర్ ల్యాండ్
👉కల్టివేషన్ ల్యాండ్
👉లేఅవుట్= మొక్కల కాన్సెప్టు( వెంచర్)
👉కమర్షియల్ ల్యాండ్
👉కోళ్ల ఫార్మ్స్
👉ఇల్లు= ఇళ్ల స్థలాలు= షాపులు
👉షాపింగ్ కాంప్లెక్స్
👉గెస్ట్ హౌసెస్= ఫామ్ హౌస్= స్విమ్మింగ్

అనుకూలత కలిగిన సైట్లు మావద్ద అమ్ముటకు
కొనుటకు రెడీగా ఉన్నవి

⭐భూమి అమ్మ దాల్చిన. కొన దలచిన⭐
B. V. R మూర్తి
8143122188
విశాఖ డిస్ట్రిక్ట్ & అనకాపల్లి డిస్ట్రిక్ట్

🙏 ధన్యవాదాలు 🙏
800 స్క్వేర్ యార్డ్
👉తూర్పు ఫేసింగ్ 2 ఫ్లోర్
👉డబల్ బెడ్ రూమ్ ఫ్లాట్ సేల్ కి రెడీగా
ఉంది( గోల్డెన్ ఛాయిస్ ) మీ చేతుల్లో
👉ఫర్నిచర్ To ఎలక్ట్రానిక్ ఐటమ్
👉2 ఏసీలు. 4 సీలింగ్ ఫ్యాన్స్
👉మూవీ ప్రాసెసర్ + మూవీ స్క్రీన్
👉హోమ్ థియేటర్+ LED టీవీ
👉వాటర్ ప్యూరిఫై+ ఫ్రిడ్జ్
ఒక డబల్ కాట్ మంచం+ దివానా కట్
👉మొదలగు వాటితో కలిపి సేల్ కి రెడీగా ఉన్నది
👉కేవలం 30 లక్షలు మాత్రమే
👉సంప్రదించవలసిన వారు
శ్రీ దుర్గా గంగాభవాని
రియల్ ఎస్టేట్& కన్సల్టెన్సీ
BVR మూర్తి
8143122188
విశాఖ డిస్ట్రిక్ట్ To అనకాపల్లి డిస్ట్రిక్ట్

👉చోడవరం శివాలయం వీధిలో
ఇప్పుడే ఇల్లు కట్టుకునే అనుకూలత
👉147 గజాలు సైట్ సెల్ కి రెడీ
దక్షిణం ఫేసింగ్ 20 అడుగుల రోడ్డు
బస్టాప్ షాపింగ్ కాంప్లెక్స్ అతి చేరువ

👉BVR మూర్తి
👉8143122188
విశాఖ డిస్ట్రిక్ట్ To అనకాపల్లి డిస్ట్రిక్ట్


# 175 సీట్లు మాట దేముడెరుగు.. ఇరవై సీట్లు వస్తే గొప్పే

**అమరావతి**: ఏపీలో బలమైన పార్టీగా వైసీపీ ఉందని ఆ పార్టీ నాయకులు చెబుతారు. ఇక జగన్ అయితే 175 కి 175 సీట్లు ఎందుకు రావు అని పార్టీ వారికి చెబుతూ సమీక్షలు నిర్వహిస్తారు. ఏపీపీలో విపక్షం అన్నది లేకుండా మొత్తానికి మొత్తం మేమే గెలుచుకుంటామని జగన్ గట్టిగానే ప్రకటిస్తున్నారు. చాలా మంది వైసీపీ నేతలు మంత్రులు కూడా తిరుగులేని మెజారిటీతో మరోసారి ఏపీలో వైసీపీ గెలిచి తీరుతుందని సవాళ్ళు కూడా చేస్తున్నారు.ఇక విపక్షాలు మేమీ గెలుస్తామని చెప్పుకుంటున్నాయి. పొత్తుల విషయనంలో కూడా ఎవరి వ్యూహాలు వారు రూపకల్పన చేసుకుంటున్నాయి. సర్వేలు కూడా తమ పార్టీ గెలుస్తుంది అంటే తమ పార్టీ గెలుస్తుంది అని చెప్పుకునేలా చేయించుకుంటున్నాయి. అయితే వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఘోరంగా ఓడిపోతుంది అని ఆ పార్టీకే చెందిన ఎంపీ రఘురామ క్రిష్ణం రాజు అంటున్నారు.ఆయన తాజాగా ఒక మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సంచలన కామెంట్స్ చేశారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి 175 సీట్లు మాట దేముడెరుగు గట్టిగా ఇరవై సీట్లు వస్తే గొప్పే అని ఆయన చెప్పడం గమనార్హం. ఏపీ జనాలు వైసీపీ మీద పూర్తి వ్యతిరేకతతో ఉన్నారని వారు ఏపీలో వైసీపీని దించడానికి చూస్తున్నారని రఘురామ తనదైన సర్వేను ఆవిష్కరించారు.అంతే కాదు ఏపీలో సంక్షేమ కార్యక్రమాలు



అమలు చేసినా కూడా జనాలు ఈసారి వైసీపీకి ఓటేయరని అది తమ సొమ్ము అని తాము పన్నులతో కట్టిన డబ్బులనే తిరిగి ఇస్తున్నారు అని జనాలు తెలుసుకున్నారని ఆయన విశ్లేషిస్తున్నారు. ఏపీలో వైసీపీ ఓటమికి చాలా కారణాలు ఉన్నాయని వ్యవస్థలను పూర్తిగా విధ్వంశం చేయడం అభివృద్ధి లేకపోవడం ప్రతిపక్షాలను హింసించడం వంటి అనేక కారణాల్తో పాటు ప్రజల మీద ఎన్నో భారాలు వేశారని అన్నారు.విద్యుత్ పన్నులతో పాటు నిత్యావసర ధరలు పెంచారని ఏపీలో పెట్రోల్ వంటి వాటి మీద పన్నులు ఎక్కువ చేశారని ఇదంతా సామాన్య మధ్యతరగతి వర్గాలు వైసీపీ మీద తిరుగుబాటు చేయడానికి కారణాలు అని ఆయన అన్నారు. ఏపీలో రాజకీయంగా ఈసారి వైసీపీకి చుక్కలు చూపించేందుకు జనాలు సిద్ధంగా ఉన్నారని రాజు గారు అంటున్నారు.

ఇదిలా ఉంటే రఘురామ మరింత ఆసక్తిని గొలిపే విషయాలను కూడా ప్రస్థావించారు. వైసీపీ తానుగా చేయించుకున్న సర్వేలలో కూడా ఈసారి నలభై సీట్లు మాత్రమే వస్తాయని తేలిందని చెప్పుకొచ్చారు. ఏపీలో వైసీపీకి ఈసారి ఉభయ గోదావరి జిల్లాల్తో పాటు క్రిష్ణా ఉత్తరాంధ్రా జిల్లాలలో పరిస్థితి చాలా దయనీయంగా ఉందని రాజు పేర్కొన్నారు. ఆఖరుకు ప్రశాంత్ కిశోర్ కూడా మరోసారి ఏపీలో వైసీపీ అధికారంలోకి రాదు అని తేల్చేశారు అని రాజు గారు చెప్పడం విశేషం. ఇక వచ్చే ఎన్నికల్లో సగం మంది సిట్టింగులకు టికెట్ ఇవ్వను అని జగన్ అంటే అది ప్రతిపక్షలా నెత్తిన పాలు పోసినట్లే అని రాజు చెప్పుకొచ్చారు. జగన్ ఈ మధ్య తీసుకున్న అనేక నిర్ణయాలు అన్నీ కూడా విపక్షానికి కలసివచ్చేవే అని ఆయన పేర్కొన్నరు. అదే విధంగా వైసీపీ డబ్బులిచ్చి గెలవాలని చూస్తోందని కానీ ఆ పార్టీ ఇచ్చే డబ్బులు తీసుకుని జనాలు విపక్షానికి ఓటు వేస్తారని ఆయన చెబుతున్నారు.తెలంగాణాలో మునుగోడు ఉప ఎన్నికల్లో టీయారెస్ గెలవడం వేరు ఏపీలో రాజకీయ పరిస్థితులు వేరు అని ఆయన అంటున్నారు. కేసీయార్ పాలన ఏపీలో జగన్ పాలన కంటే చాలా రెట్లు బెటర్ గా ఉందని అందుకే ఆ ఉప ఎన్నికల్లో ఆ పార్టీని గెలిపించారని ఏపీలో మాత్రం వైసీపీని చిత్తుగా జనాలు ఓడిస్తారు అంటూ రెబెల్ రాజా వారు తన సర్వేను చదివి వినిపించారు. నిజంగా అలాగే జరుగుతుందా. ఏపీలో వైసీపీ ఘోరంగా ఓడుతుందా. ఇరవై సీట్లు కూడా ఆ పార్టీకి రావా అంటే చూడాలి మరి.

## తెనాలి తెలుగు తేజం

బుర్రి పాలెం బుల్లోడు, మన ఘట్టమనేని క్రిష్ణ, నట శేఖర బిరుదాముకితుడు, నటన కు నిర్వచనం, నట శ్రేష్ఠి, ఆదుర్తి తో ఆరంభం, తన నటన ప్రస్థానం, తిరుగులేని నటన కౌసల్యం, ఐదు దశా బదాల, నటన ప్రస్థానం, మధ్యలో రాజ కీయ రంగ, ప్రవేశం. అదే నట శేఖరుని చతురత. పార్లమెంట్ సభ్యునిగా, గెలుపు, ఓ ఊహించని, పరిణామం.

విమర్శ లకు, విభేదాలకు, దూరం, వారి వ్యక్తిత్వం, అటు నటన ఇటు సినీ, నిర్మాణం తనకే చెల్లు. అందుకే అందరి ఇష్టుడు, అయ్యాడు మన క్రిష్టుడు. తన నటనా వార సత్వాన్ని, మహేష్ ని మన కంద, చేసిన ఘనుడు మన ఘట్టమనేని.

డాక్టర్ నండూరి రామకృష్ణ

## నాటి తరం

కధా నాయకులు, అంతం అవుతున్నారు, వరుసగా, వారి తీపి, గుర్తులు మిగిల్చి. నట రత్న నందమూరి, నట భూషణ శోభన బాబు, నట సామ్రాట్ అక్కినేని, నట రెబల్ క్రి ష్ణం రాజు, నేడు నట శేఖర క్రిష్ణ, పంచ నట దిగ్గజా లు, వెండి తెరకు వెలుగులు, నింపి నింగి కేగసారు.

అలాగే మధుర గాయకుడు బాలు, గేయ రచయిత సిరి వెన్నెల, గాయని లతా మంగేష్కర్.

వారు భౌ తికంగా మన మధ్య, లేక పోయిన వారు తీపి స్మృతులు, తెలుగు ప్రజనీకానికి పుష్కళంగా, పంచి చిర కాలం వారు గుర్తు ఉండి పోయేలా చేసారు. కారణ జన్మ లయ్యారు.

డాక్టర్ నండూరి రామకృష్ణ

# స్వర్గీయ సూపర్ స్టార్ కృష్ణ కు నివాళి !

## అప్రత్యామ్నాయ తార

గూఢచారి సినిమాలకు ఆయన బ్రాండ్ అంబాసిడర్. కౌబాయ్ చిత్రాలకు చెరగని చిరునామా !

వినోదం పంచే చిత్రాలైనా, విషాదం నింపే దృశ్యాలైనా, ప్రేక్షకుల హృదయాలను దోచుకునే నటశేఖరుడు !

అల్లూరి సీతారామరాజుగా సినీ పరకాయ ప్రవేశం చేసి ఒప్పించి మెప్పించిన సూపర్ స్టార్ !

నేటి రాజకీయాలపై, నిరసన జెండా ఎగరేసి, సంచలనాత్మక చిత్రాలు, నిర్మించిన ధిక్కార స్వరం.

నూతనావిష్కరణలకు శ్రీ కారం చుట్టి సింహాసనధిష్టించిన పద్మవిభూషణం!

కార్తీకంలో శివైక్యం పొంది, కైలాసానికేగిపోయిన, అమరజీవీ హెవెన్ స్టార్ వై అలరించు దివ్యాత్మవై మమ్మల్ని దీవించు !

# ఉక్కు ఉద్యమంలోకి యువత ముందుకు రావాలి



**గాజువాక, (విశాఖ సమాచారమ్)**: ఉక్కు నగరం సీఐటీయూ కార్యాలయంలో వైర్ రాడ్ మిల్2 విభాగం యొక్క మహాసభ బుధవారం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. విభాగం అధ్యక్షు లుగా ఆర్. రామ్మోహన్ రావు, కార్యదర్శిగా సి.హెచ్. అరుణ్ కుమార్ లతో పాటు ఎనిమిది మంది కార్యవర్గ సభ్యులు పదిహేనుమంది కమిటీ మెంబర్లను ఎన్ను కున్నారు. దీనికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సీఐటీయూ అధ్యక్షులు జె. అయోధ్యరాం మాట్లాడుతూ ఎన్నో పోరాటాలతోను, ఆత్మ బలిదానాలతోను ఏర్పడ్డ స్టీల్ ప్లాంట్ కి సొంతగనులివ్వకుండా బిఐయఫ్ఆర్ , ఐపీవో పేరున వాటాల విక్రయం, టీం యంసి, పోస్కో అంటూ మొదటి నుంచి ప్రభుత్వం వివక్ష, నిర్లక్ష్యంతో స్టీల్ ప్లాంట్ మీద దాడి చేస్తున్నప్పటికీ కార్మికులు ఐక్యతతో అలాంటి దుశ్చర్యలను తిప్పి కొడుతూ రేయింబవళ్లు కష్టపడి పని చేస్తూ ప్లాంట్ లాభాలకి దోహదపడడం అభినందనీయమన్నారు. అయినప్పటికీ నేడు బి.జె.పి కేంద్ర ప్రభుత్వం ప్లాంట్ మొత్తాన్ని ప్రైవేట్ వ్యక్తులకు అమ్మకానికి పెట్టడం దుర్మార్గమని తక్షణం ప్రైవేటీకరణ ను ఆపాలని డిమాండ్ చేశారు. ప్లాంట్లో యువ ఉద్యోగుల శక్తి చాలా బలీయంగా ఉందని ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా జరుగుతున్న ఈ ఉక్కు ఉద్యమం లో ప్లాంట్లో ఉన్న యువతతో పాటు జిల్లా మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యువత ఉద్యమంలో ఉప్పెనలా పాల్గొని ఉద్యమాన్ని మరింత ఉధృతంగా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఇప్పటిదాకా నూతన వేతన ఒప్పందం ప్లాంట్లో ఇంకా అమలుకాకపోవడం దురదృష్టకరమని, రాబోయే రోజుల్లో వేతన ఒప్పందం మీద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు ఆయన అన్నారు. కనుక ఆ ఉద్యమాలను బలోపేతం చేస్తూ యువత ఉద్యమాలలో చురుగ్గా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఉపకార్యదర్శి యు.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సొంత గనులను కేటాయించకపోయినా నేటి వరకు ప్లాంట్ కు ఆపరేషన్ లాస్ లేదని ఆయన వివరించారు. నేడు ప్లాంట్ ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు ప్రధాన కారణం ప్రభుత్వ విధానాలని ఆయన అన్నారు. కనుక ఈ పరిస్థితులను ఎదుర్కోవడానికి ఐక్య ఉద్యమాలతో యువత మరింత భాగస్వామ్యం కావాలని ఆయన అన్నారు. విభాగ కార్యదర్శి అరుణ్ మాట్లాడుతూ వేతన ఒప్పందం అమలుకాక ఇబ్బందులు పడుతున్నామని, పెరిగిపోతున్న నిత్యావసర ధరల్లో చాలీ చాలని జీతాలతో బ్రతకడం కష్టంగా ఉంటుందని త్వరగా వేతన ఒప్పందం అమలయ్యేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ట్రిఫ్ట్ డైరెక్టర్ కర్రి శ్రీనివాస్ ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల కార్యదర్శులు వి. మురళీ, కె.ఆర్కే.రాజు, మధు వైర్ రాడ్ మిల్ 2 నూతన కార్యవర్గ సభ్యులు పంకు చిన్నారావు, సంతోష్, గాదె శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి వి ప్రసాద్ మరియు ఇతర సభ్యులు పెద్ద ఎత్తున కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# టిబి బాధితులకు పౌష్టికాహారానికి దాతలు ముందుకు రావాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్)**: టిబి బాధితులకు పౌష్టికాహారాన్ని కల్పించుట దాతలు ముందుకు రావాలని జిల్లా క్షయ నివారణ అధికారి డా. సి.హెచ్. విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ముగ్గురు దాతలను నిక్షయ మిత్రా లుగా రిజిస్టర్ చేసి, వారి ద్వారా క్షయ వ్యాధి రోగులకు పౌష్టికాహరాన్ని అందించే కార్యక్రమాన్ని జిల్లా క్షయ నివారణ అధికారి మక్కువ పిహెచ్ సి పరిధిలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా క్షయ నివారణ అధికారి మాట్లాడుతూ టీబీ రోగులు మందులు వాడే 6 నెలల పాటు ప్రతి నెల పౌష్టికాహరాన్ని వివిధ ఆహార ధాన్యాలను వస్తు రూపంలో సహాయం చేయుటకు దాతలు వారిని దత్తత తీసుకోవటం జరుగుతుందన్నారు. పార్వతీపురం వంటి జిల్లాలకులో పేద రోగులకు ఈ పథకం ఒక వరం లాంటిదని, మరింత మంది దాతలు ముందుకు వచ్చి నిక్షయ మిత్రలుగా నమోదై పేద రోగులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. దీనిలో భాగంగా ఒక్కో రోగికి నెలకు రూ.7 వందలు నుండి వెయ్యి రూపాయల విలువ చేసే పౌష్టిక ఆహార ధాన్యాలను వారి చికిత్సా కాలం 6 నెలలు పాటు ఇవ్వ వలసి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వారి లెప్రోసీ రోగ నిర్ధారణ వారోత్సవాల సర్వే జరుగుతున్న తీరును, వాటి నివేదికలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సాలూరు టిబి యూనిట్, మక్కువ పీహెచ్ సి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాదం చెట్టు ఉపయోగాలు

బాదంలో రెండు రకాలు ఉన్నాయి. వాటిలో తీపి బాదం , సీమ బాదం ముఖ్యం అయినవి. సీమ బాదం అంటే నాటు బాదం . ఇప్పుడు మీకు ఈ బాదం చెట్టు ఆయుర్వేద వైద్యంలో ఎలా ఉపయోగపడుతుందో వివరిస్తాను.

బాదం పప్పు రోజుకి 6 తీసుకుని రాత్రి నీటిలో నానబెట్టి ఉదయం పరగడుపున పొట్టు తీసి తీసుకున్నచో కళ్ళకి అమితమైన బలాన్ని ఇచ్చును. ఇలా కొన్నిరోజులు వాడితే సైటుకి సంబంధించిన సమస్యలు అన్ని తొలగిపోవును.

బాదంపప్పు అంజీర పండుతో కలిపి సేవిస్తున్న మలబద్ధకం సమస్య తీరును.

బాదం చెట్టు యొక్క పచ్చి ఆకులని నూరుకొని ఆ రసాన్ని 3%ఎత్రీ% తీసుకున్నచో కడుపులోని నులిపురుగులు నశించును.

నీడన ఎండిన బాదం చెట్టు ఆకులను చూర్ణం చేసి లొపలికి తీసుకున్న రక్తస్రావం అరికట్టును.

బాదం తైలం మర్దన చేసుకున్న శరీరం గట్టిపడును. కండరాలకు బలం చేకూర్చును .

బాదం పప్పు నూరుకొని చర్మవ్యాధుల పైన లేపనంగా వాడితే పొడలు , జిల హరించును.

బాదం పప్పు మెత్తగా నీటితో నూరిన తెల్లగా పాలవలె మారును . అలా నూరిన దానిని వడకట్టి సేవిస్తుంటే నెత్తురు బంక , బంక విరేచనాలు తగ్గిపోవును . అదేవిధంగా శరీరంలో చెడ్డ మలం అంతా వెడలించి కడుపునొప్పి హరించును .

స్తనాల వాపు , పోటు ఉన్నప్పుడు బాదం పప్పు నూరి స్తనాలకి లేపనం చేసుకుంటే వాపులు నొప్పులు హరించును .

బాదం నూనె వేడిపాలలో కలుపుకుని తాగుతూ



ఉంటే ఉష్ణ శరీరం కలవారికి వేడిని తగ్గించి విరేచనబద్ధం చేయును .

బాదంపప్పు పై పెంకులని కాల్చి బూడిద చేసి చూర్ణం చేసి నిలువ ఉంచుకుని ఆ చూర్ణంతో ప్రతిరోజు ఉదయాన్నే పండ్లు తోముకుంటూ ఉంటే పండ్లను , పండ్లకుదుళ్ళని గట్టిపరచును. చిగుళ్లవాపుని హరించును .

పండ్లు తెల్లగా అవుతాయి. నోటిదుర్వాసన పోవును.

బాదం నూనె తో తయారుచేసిన సబ్బు ఉపయోగించడం వలన చర్మాన్ని మృదువుగా ఉంచి ముఖవర్చస్సుని కాంతివంతంగా ఉంచుతుంది.

బాదంపప్పుతో చేసిన మురబ్బా సేవిస్తుంటె శరీరానికి బలాన్ని కలిగిస్తుంది. మూత్రనాళంలోని మంట , మూత్రకోశంలోని మంట తగ్గును. మూత్రావయవాలలోని పుండ్లని మాన్పును.

రక్తవృద్ధికి అట్లు (దోసెలు) చేసేప్పుడు బాదంపప్పుని అందులో కలుపుకుని తినవలెను.అతిమూత్రవ్యాధి కూడా నివారణ అగును.

మంచి సుఖనిద్ర కు రాత్రి పడుకునే ముందు ఒక తులము పటికబెల్లం కి 6 బాదం పప్పులు కలిపి తీసుకుంటే మెదడుకి , కళ్ళకి విపరీతమైన బలం చేకూర్చును . సుఖనిద్ర కలుగును.

కుక్కవిషం వెంటనే దిగుటకు కుక్క కరిచినవెంటనే బాదం పప్పు అంజీరాతో కలిపి తిని బాదంపప్పు నూరిన ముద్దని కరిచినచోట వేసి కట్టుకడితే కుక్కకారిచిన దోషము హరించును.

మూత్రాశయంలో రాళ్లు ఏర్పడినవారు నిత్యం బాదంపప్పు తీసుకోవడం వలన రాళ్లు కరిగిపోవును. మరియు రాళ్లు ఏర్పడవు.

శరీరంలో గల విపరీతమయిన వేడితగ్గటానికి 8 బాదం పప్పులు , చిన్న యాలుక్కాయలు 8 సోంపు గింజలు 5 గ్రాములు , 5 ద్రాక్షాపండ్లు వీటన్నింటిని కలిపి నూరి వడకట్టుకొని వాటికి పటికబెల్లం చేర్చి రెండుపూటలా సేవిస్తుంటే ఒంట్లోని వేడితగ్గించి శరీరానికి బలం చేకూర్చును .

ముఖముమీద మచ్చలు పోవడానికి బాదంపప్పు పన్నీటితో మెత్తగా నూరి ఉదయం సాయంత్రం ముఖమునకు రాసుకొని ఒక 2 గంటల వరకు ఉంచి చల్లని నీటితో శుభ్రపర్చుకొంటూ ఉన్నయెడల శరీరంపైన మచ్చలు పోతాయి. ముఖం నునుపుగా తయారు అగును.

నేను రాసిన " ప్రాచీన ఆయుర్వేద ఔషధాలు " మరియు " ఆయుర్వేద మూలికా రహస్యాలు " రెండు గ్రంథాలలో ఎన్నో రహస్య చిట్కాలు , మా కుటుంబపరంగా గత 250 సంవత్సరాల నుంచి మా పెద్దవారు మాకు అందించిన ఎంతో అనుభవసారాన్ని ఈ గ్రంథాలలో అందరి అర్ధం అయ్యే విధంగా సామాన్య బాషలో వివరించాను. ఇంట్లో ఉండి మరియు అందుబాటులో ఉన్న వాటితోనే పెద్ద పెద్ద రోగాలు నయం చేసుకునే విధంగా అత్యంత సులభయోగాలు మన ప్రాచీన భారతీయులు రచించిన చెట్లను బట్టి భూమిలో నీటిని కనుక్కునే విధానాలు , వృక్షాలకు ఆయుర్వేద మూలికల ఉపయోగించి దిగుబడి పెంచే వృక్షాయుర్వేద చిట్కాలు , రైతులకు ఉపయోగపడే విధంగా ఏయే నక్షత్రాలలో పంటలు వేస్తే ఫలితాల ఎక్కువుగా ఉంటాయో తిథి, నక్షత్ర, వారాలతో సహా ఇవ్వడం జరిగింది. ఆయుర్వేదం నేర్చుకోవాలి అనుకునేవారికి ఇది మంచి దిక్సూచిలా ఉపయోగపడును.

నా మూడొవ గ్రంథము నందు 50 రకాల మొక్కల గురించి అత్యంత విపులంగా ఇవ్వడం జరిగింది . ఈ మొక్కలన్నియు ప్రతి ఒక్కరికి తెలిసినవి మరియు మన ఇంటి చుట్టుపక్కల ఉన్నటువంటివే . ఈ గ్రంథములలో మీకు లభ్యమయ్యే సమాచారం మరే గ్రంథములలో లభ్యం అవ్వదని చెప్పగలను . మొక్కలను సులభముగా గుర్తించుటకు రంగుల చిత్రములు కూడా ఇవ్వడం జరిగినది . ఏయే జబ్బులకు ఎటువంటి ఆహారపదార్థాలు తీసుకోవలెనో , తీసుకోకూడదో కూడా సంపూర్ణముగా మీకు ఇందులో లభ్యం అగును . ఔషధాలు మరియు తీసుకోవాల్సిన ఆహారవిహారాలు ఒకేదగ్గర లభ్యం అగును .

ప్రాచీన ఆయుర్వేద ఔషధాలు గ్రంథము 288 పేజీలతో ఉండును . దీని విలువ 400 రూపాయలు , ఆయుర్వేద మూలికా రహస్యాలు గ్రంథము 384 పేజీలతో ఉండి 500 రూపాయలు , సర్వమూలికా చింతామణి గ్రంథము 352 పేజీలతో ఉండును . దీని విలువ 550 రూపాయలు . అందరికి అర్ధమయ్యేలా సులభ బాషలో ఉండును. గ్రాంథిక భాష ఉపయోగించలేదు .

ఈ గ్రంథములు కావలసిన వారు 9885030034 నంబర్ కు Phonepay or Googlepay or Paytm కు డబ్బు పంపించి ఇదే నంబర్ కు Whatsup నందు screenshot పెట్టి మీ పూర్తి Adreass ఇవ్వగలరు . కొరియర్ చార్జీ 100 రూపాయలు అదనం .

కాళహస్తి వేంకటేశ్వరరావు
అనువంశిక ఆయుర్వేద వైద్యులు
9885030034
ఈ గ్రంథాలు కావలసినవారు డైరెక్టుగా ఫోన్ చేయండి . సంప్రదించవలసిన నెంబర్ 9885030034.

# అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజాభిమానం పొందాలి

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు మద్దతుధర అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు చేపడుతోందని.. ఈ కార్యక్రమంపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని రాష్ట్ర బీసీ సంక్షేమం సమాచార, పౌర సంబంధాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. కాకినాడ జెడ్‌పీ కార్యాలయ సమావేశ మందిరంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జెడ్‌పీ ఛైర్‌పర్‌ణన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమం సమాచార, పౌర సంబంధాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, కాకినాడ జిల్లా కలెక్‌వర్ డా. కృతికా శుక్లా, డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, కాకినాడ ఎంపీ వంగా గీత, జెడ్‌పీ సీఈవో ఎన్‌వీవీ సత్యనారాయణ, శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, జెడ్‌పీటీసీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ఖరీఫ్ ధాన్యం సేకరణ, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు, రహదారులు-భవనాలు, గిరిజన ప్రాంతాల సమస్యలు-పరిష్కారం తదితర అంశాలపై చర్చించారు. జెడ్‌పీటీసీలు ఆయా ప్రాంతాలకు సంబంధించిన అంశాలను ప్రస్తావించగా.. అధికారులు సమాధానమిచ్చారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు విప్లవాత్మక కార్యక్రమం కింద దేశంలో ఎక్కడాలేని విధంగా 32 లక్షలకు పైగా ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి.. ఇళ్ల నిర్మాణాలకు గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చూపిన చొరవ దేశానికే ఆదర్శంగా నిలిచిందని.. ఇళ్ల నిర్మాణాల్లో రాష్ట్రం చూపుతున్న ప్రగతిని, పనితీరును భారత ప్రభుత్వం ప్రశంసించిందని పేర్కొంటూ జెడ్‌పీ ఛైర్‌పర్సన్.. ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెట్టగా ఈ తీర్మానాన్ని సభ ఆమోదించింది.

ప్రత్యేకంగా ప్రశ్నోత్తరాల సమయం: మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ:- మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ ఈ-క్రాప్ బుకింగ్, ఈ-కేవైసీ విధానాలను తీసుకొచ్చి.. అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఆర్‌బీకేల ద్వారా ధాన్యం కొనుగోళ్లు జరుపుతున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంపై పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకొని, కార్యక్రమం సజావుగా ముందుకెళ్లేలా, రైతుకు మేలు జరిగేలా చూడాలని సూచించారు. హమాలీ, రవాణా ఛార్జీలను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని వెల్లడించారు. స్థానిక సమస్యలను ప్రస్తావించి.. వాటికి పరిష్కారం లభించేలా వీలుకల్పించేందుకు జెడ్‌పీటీసీలకు జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో గంట పాటు ప్రశ్నోత్తరాల సమయాన్ని కేటాయించే ప్రక్రియను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజాభిమానం పొందాలని మంత్రి వేణుగోపాలకృష్ణ సూచించారు.

ఏప్రిల్ నాటికి రహదారుల పనుల పూర్తి: మంత్రి దాడిశెట్టి రాజా:- రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టా రాజా మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని అన్ని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ రహదారులను పనులను వచ్చే మార్చి, ఏప్రిల్ నాటికి పూర్తిచేయనున్నట్లు వెల్లడించారు. గిరిజన ప్రాంతాల స్థానిక ప్రజాప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకొచ్చిన రహదారుల పనులను సత్వరం పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఆర్‌బీకేల ద్వారా ధాన్యం కొనుగోలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే రవాణా అడ్వాన్సు మొత్తాన్ని విడుదల చేసినట్లు తెలిపారు. కాకినాడ జిల్లాలో ఖరీఫ్ (2022-23) సీజన్‌కు సంబంధించి 263 ఆర్‌బీకేల పరిధిలో ధాన్యం సేకరణకు ఏర్పాట్లు చేసినట్లు స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు వీలుగా ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. అవసరమైన స్థాయిలో ఆర్‌బీకేల్లో గన్నీ సంచులను, నాణ్యతా ప్రమాణాల పరీక్షల పరికరాలను, సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు వివరించారు. ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని.. దళారుల బారినపడకుండా పూర్తి మద్దతు ధర పొందాలని మంత్రి దాడిశెట్టి రాజా సూచించారు. స్వతంత్ర భారత దేశంలో ఎప్పుడూ లేని విధంగా గౌరవ ముఖ్యమంత్రి నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకాన్ని రాష్ట్రంలో విజయవంతంగా అమలుచేస్తున్నారని మంత్రి దాడిశెట్టి రాజా పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జాప్యం లేకుండా చూసేందుకు ఖాళీ వాహనం బరువును ఆర్.సి.బుక్ లోని వివరాలు ద్వారా తీసుకొనున్నట్లు తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన అంశాలను క్షుణ్నంగా పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోనున్నట్లు కాకినాడ, డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్లు డా. కృతికా శుక్లా, హిమాన్షు శుక్లా తెలిపారు.

క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలుకు సంబంధించి గ్రామీణ వ్యవసాయ సహాయకులు, టెక్నికల్ అసిస్టెంట్లు, వాలంటీర్లు అధికారులతో సమన్వయంతో పనిచేస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్‌కుమార్.. వ్యవసాయ శాఖపై చర్చ సందర్భంగా వివరించారు. 21 రోజుల్లో ధాన్యం సొమ్ము రైతుల ఖాతాల్లో నేరుగా జమకానున్నాయన్నారు. ఈసారి దిగుబడి బాగుందని.. ప్రతి ఆర్‌బీకేలో అవసరమైనన్ని గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఇప్పటికే 28 కేంద్రాల పరిధిలో ముమ్మరంగా కోతలు, కొనుగోళ్లు జరుగుతున్నాయని.. మరో వారం రోజుల్లో మిగిలిన ఆర్‌బీకేల పరిధిలోనూ కొనుగోళ్లు పెరగనున్నట్లు తెలిపారు. అదే విధంగా నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంపై చర్చ సందర్భంగా గృహ నిర్మాణ ప్రాజెక్టు డైరెక్టర్ బి.సుధాకర్ పట్నాయక్ జిల్లాలో పథకం అమలు తీరుతెన్నులను వివరించారు. జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన-వైఎస్సార్ అర్బన్ బీఎల్‌సీ పథకం కింద 72,718 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. అదే విధంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన-వైఎస్సార్ గ్రామీణ పథకం కింద 3,095 ఇళ్లు మంజూరైనట్లు వివరించారు.

సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు: శాసనమండలి సభ్యులు చిక్కాల రామచంద్రరావు, ఐ.వెంకటేశ్వరరావుబీ అనపర్తి, జగ్గంపేట, రాజోలు, కాకినాడ గ్రామీణం, రాజానగరం శాసనసభ్యులు డా. సత్తిసూర్యనారాయణరెడ్డి, జ్యోతుల చంటిబాబు, రాపాక వరప్రసాద్, కురసాల కన్నబాబు, జక్కంపూడి రాజాబీ జెడ్‌పీ వైస్ ఛైర్‌పర్సన్లు బుర్రా అనుబాబు, మేరుగు పద్మలతలతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# సూపర్ స్టార్ కృష్ణ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన ప్రభాస్ ఫ్యాన్స్

**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ సినీ నటుడు సూపర్ స్టార్ కృష్ణ మృతి పట్ల పిఠాపురం ప్రభాస్ ఫ్యాన్స్ సంతాపం వ్యక్తం చేసారు. పట్టణ చిన్నమాంబ పార్క్ సమీపంలో బస్ స్టాప్ వద్ద సూపర్ స్టార్ కృష్ణ మహేష్ అభిమానులు ఏర్పాటు చేసిన సంతాప సభలో వారు పాల్గొని కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభాస్ ఫ్యాన్స్ మాట్లాడుతూ టాలీవుడ్ జేమ్స్ బాండ్ గా తెలుగు చిత్ర సీమాలో ఐదు దశాబ్దాల సుదీర్ఘ ప్రస్థానంలో సాహసమే నా ఊపిరిగా అంటూ 350 పైగా చిత్రాల్లో అలరించి ప్రేక్షకుల గుండెల్లో ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్న సూపర్ స్టార్ కృష్ణ ఇక లేరంటే నమ్మలేకపోతున్నామని సినీ పరిశ్రమలో మరో దిగ్గజం కోల్పోవడం బాధాకరమని ఘట్టమనేని కుటుంబానికి వారి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీకోలు రాజశేఖర్, దోమడా నగేష్, ఇంజూరుపు శ్రీనివాస్, గెడ్డం దుర్గాప్రసాద్, షేక్ రెహమాన్, సకిపల్లి రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# 79 వ వార్డులో స్వచ్ఛ సర్వేక్షణ



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా 79 వ వార్డు దేశపాత్రునిపాలెం లో బుధవారం తడి ,పొడి, మరియు ప్రమాదకరమైన చెత్తను వేరుచేసి విడివిడిగా చెత్త డబ్బాల్లో వేసి జీవీఎంసీ వాహనానికి అందించాలని కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సానిటరీ ఇన్స్పెక్టర్, మరియు సచివాలయ సిబ్బంది, సానిటరీ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

**ఇరువది నాలుగవ రోజు పారాయణము**

**సప్తదశాధ్యాయము**

ఇక ఇక్కడ యుద్ధరంగంలో - అతిలోకమైన శివశౌర్యానికి చిన్నబుచ్చుకొన్న జలంధరుడు పునః ఈశ్వరుణ్ణి సమ్మోహింప చేయదలచి మాయాగౌరిని సృష్టించాడు. ఒక రథం పై కట్టివేయబడి - నిశుంభాది నిశాచరుల చేత వధింపబడుతూ వున్న ఆ మాయా గౌరిని చూసాడు శివుడు. చూసీ చూడగానే ఉద్విగ్న మానసుడైన ఉగ్రుడు యుద్ధాన్నీ, తన పరాక్రమాన్నీ, కర్తవ్యాన్ని విస్మరించి ఉదాసీనుడై వుండిపోయాడు. అదే అదనుగా జలంధరుడు ఆ పుంఖశాడైకాలైన మూడు బాణాలను శివుని శిరసు పైనా, వక్షస్థలం పైనా, ఉదరమందునా ప్రయోగించాడు. అయినా ఈ జంగమయ్యలో చలనం లేదు. అటువంటి సమయంలో అదంతా రాక్షసమాయగా బ్రహ్మదేవునిచే బోధించబడిన వాడై, కోలుకొనిన ఆ పరమేశ్వరుడు జ్వాలామాలాతి భీషణమైన రౌద్రరూపాన్ని ధరించాడు. ఆ స్వరూపాన్ని చూసేందుకు సహితం శక్తి చాలక అనేక మంది రాక్షసులు పారిపోసాగారు. అలా పారిపోతున్న వారిలో వున్న అగ్రనాయకులైన శుభ, నిశుంభులను చూచిన రుద్రుడు - పారిపోతున్న వాళ్లంతా పార్వతి చేతిలో మరణించెదరు గాక' అని శపించాడు. అది గమనించిన జలంధరుడు బాణవర్షంతో అంధకారాన్ని కల్పించాడు. శివుడు తన తపోబలంతో ఆ చీకట్లను చీల్చివేశాడు. ఉడికిపోయిన జలంధరుడు పరిఘాయుధంతో పరుగు పరుగున వచ్చి ఈశ్వరుని వాహనమైన ఎద్దును భయంకరంగా గొట్టాడు. ఆ దెబ్బకు నంది యుద్ధ రంగం నుండి పరుగు తీయసాగింది. దానిని మళ్లించడం సాంబశివునికి కూడా సాధ్యం కాలేదు. ఎక్కడ లేని కోపం వచ్చింది రుద్రుడికి. వెనువెంటనే సుదర్శన చక్రాన్ని ప్రయోగించాడు. భూమ్యాకాశాలను దహింప చేసి వేయగలిగినంతటి

వేగవంతమైన ఆ చక్రం చూపరులను భయభ్రాంతులను చేస్తూ వెళ్లి జలంధరుడి తలనరికి నేలపై పడవేసింది. అతని మొండెంలోంచి వెలువడ్డ తేజస్సు, ఈశ్వరునిలో లీనమై పోయింది. బ్రహ్మాది దేవతలందరూ సంతోషాతి రేకులూ, అవనత శిరస్కులూ అయి ఆ చంద్ర శేఖరునకు ప్రణమిల్లారు. స్తుతించారు. కృతజ్ఞతలు చెప్పుకున్నారు. అనంతరం 'బృందామోహితుడై అడవులలోబడి అల్లాడిపోతున్న విష్ణువును స్వస్థుని చేసే ఉపాయాన్ని కూడా అనుగ్రహించమని కోరగా అందుకుగాను పరాశక్తిని వేడుకోమని చెప్పి జయజయధ్వానాల నడుమ సకలగణ సమేతుడై గృహోన్ముఖుడయ్యాడు. శివాజ్ఞ ప్రకారం దేవతలు మహామాయని ప్రార్థించసాగారు. దేవతాకృత మహిమాయా ప్రార్థనం

**శ్లో॥ య దుద్భవాస్సత్వ రజస్తమో గుణాః**
**సృష్టి స్థితి ధ్వంస నిదాన కారిణః**
**య దిచ్ఛయా విశ్వమిదం భవా భవౌ**
**తనోతి మూల ప్రకృతి నతాస్స్మతామ్ ॥ 1**
**శ్లో॥ యాహి త్రయోవింశతి భేద శాభ్ధితా**
**య ద్రూపకర్మాటి జగు ప్ర యోపివై**
**జగత్యశేషే సమధిష్ఠితా పరా**

# సంపూర్ణ కార్తీక మహాపురాణం

## (నిత్య పారాయణ గ్రంథము)



**వేదాస్తు మూల ప్రకృతిం నతాస్స్మతామ్ ॥ 2**
**శ్లో॥ యద్భక్తియుక్తాః పురుషాస్తు నిత్యం**
**దారిద్ర్య భీ మోహ పరాభ వాదీన్**
**నప్రాప్నువంత్యేవ హి భక్తవత్సలాం**
**సదైవ మూల ప్రకృతిం నతాస్స్మతామ్ ॥ 3**

1. సృష్టి స్థితి లయలకు కారణమైన సత్త్వ రజస్తమో గుణాలు మూడు దేని నుంచి పుట్టినవో, దేవి యొక్క ఇచ్ఛ వలన లోకంలో జనన - మరణాలు సంభవిస్తున్నాయో అటు వంటి మూల ప్రకృతి (మహామాయ)కి నమస్కరిస్తున్నాయి.

2 ఏదైతే ఇరవై మూడు భేదములతో చెప్పబడి సమస్త లోకములను అధిష్ఠించినదో వేదములలో సైతము దేని యొక్క రూపకర్మములు కీర్తింపబడు తున్నాయో అట్టి మూల ప్రకృతికి నమస్కరిస్తున్నాను.

3. దేనియందు భక్తుడైన వాడు దరిద్రభయ, మోహ, పరాభవాలను పొందడో, ఏదయితే, తన భక్తుల యందు ఎడతెగని ప్రేమ కలదో - ఆ మూల ప్రకృతికి నమస్కరిస్తున్నాను.

**నారదోవాచ:** స్తవమే త త్రిసంధ్యాం యః పఠే దేకాగ్రమానసః

దారిద్ర్య మోహ దుఃఖాని న కదాచిత్ స్పృశంతి తమ్ ॥

నారదుడు చెబుతున్నాడు: దేవతలచే గావించబడిన ఈ మూలప్రకృతి (మహా మాయా) స్తనాన్ని ఎవరైతే ఏకాగ్రచిత్తంతో త్రిసంధ్యలూ పఠిస్తారో వాళ్లేనాడూ కూడా దారిద్ర్యాన్ని గాని, భయాన్ని గాని, మోహాన్నిగాని, దుఃఖాన్ని గాని, అవమానాన్ని గాని పొందరు. ఇక ప్రస్తుతంలోకి వద్దాము.

ఆ విధంగా దేవతలు ప్రార్థన చేయగానే ఆకాశంలో జ్వాలాయుతమైన అద్భుత తేజస్సొకటి పొడచూపి - ఓ దేవతలారా! త్రిగుణాలరీత్యా నేను త్రిమూర్తులనూ ధరించి వున్నాను. రజోగుణం వలన లక్ష్మిగాను, తమోగుణం వలన - సరస్వతిగానూ, సత్వగుణం వలన పార్వతిగానూ - విలసిల్లుతున్నది నేనే కావున, మీ వాంఛాపరిపూర్తికై ఆ లక్ష్మి-పార్వతీ-సరస్వతులను ఆశ్రయింపు 'డని ఆదేశించి అంతర్ధానమై పోయింది. దేవతలు రమా, ఉమా, సరస్వతుల చెంతకు వెళ్లి తమ మనోగతాన్ని వెల్లడించారు. భక్తవత్సలలైన ఆ తల్లులు ముగ్గురూ వారికి కొన్ని బీజాలనిచ్చి - 'విష్ణువు ఎక్కడయితే మోహావృతుడై వున్నాడో అక్కడి బీజాల్ని చల్లండి' అని చెప్పారు. దేవతలా బీజాలను తెచ్చి - శ్రీహరి మోహితుడై పడి వున్న బృందా చితా ప్రాంతమంతటా చిలకించారు.

ఓ పృథు భూపతీ! పాతివ్రత్య మహిమా సుశోభితమైన ఈ గాథను - ఏకాగ్రచిత్తంతో చదివినా, స్త్రీలుగాని, పురుషులుగానీ, ఇహంలో సంతానసంపదనూ పరంలో స్వర్గసంపదనూ పొందుతున్నారు - అన్నాడు నారదుడు.

**సప్తదశోధ్యాయ స్సమాప్తః (పదునేడవ అధ్యాయము సమాప్తము)**

**అష్టదశాధ్యాయము**

పునః నారదుడు ప్రవచిస్తున్నాడు: ఓ పృథు మహారాజా! పూర్వోక్త విధంగా బృందాచితాస్థలిలో దేవతలచే చల్లబడిన బీజాల వల్ల - త్రిగుణ శోభితాలైన ఉసిరి, మాలతి, తులసి అనే మూడు రకాల వృక్షాలు ఆవిర్భవించాయి. వీటిలో సరస్వతి వలన ఉసిరిక, లక్ష్మి వలన మాలతి, గౌరి వలన తులసి ఏర్పడ్డాయి. అంతవరకూ బృందా మోహముతో మందుడై వున్న విష్ణువు తన చుట్టూ చెట్లయి మొలచిన లక్ష్మి, సరస్వతీ, పార్వతీ మహిమల వలన, కోలుకున్నవాడై అనురాగపూరిత హృదయంతో ఆ వృక్షాలను తిలకించసాగాడు. కాని, వాటిలో లక్ష్మీదత్తబీజాలు ఈర్ష్యగుణాన్వితాలయి వుండటం వలన ఆ బీజోత్పన్నమైన 'మాలతి' బర్బరీ నామధేయమై, విష్ణువునకు ఎడమయ్యింది. కేవల అనురాగ పూరితాలయిన ఉసిరి, తులసి - మాత్రమే పీతాంబరునకు ప్రియాంకరాలయ్యాయి. తద్వారా విష్ణువు మోహ విముక్తుడై, ధాత్రీ తులసీ సమేతుడయి సర్వదేవతా నమస్కారాలనూ అందుకుంటూ వైకుంఠానికి తరలి వెళ్లాడు. అందువల్లనే కార్తీక వ్రతంలోని విష్ణుపూజలో ముందుగా తులసిని పూజించినట్లయితే పుండరీకాక్షుడు ఎనలేని సంతోషాన్ని పొందుతాడు. అంతే కాదు -

**తులసీ మహిమ**

ఎవరింటిలో తులసీవనం వుంటుందో ఆ ఇల్లు సర్వతీర్థస్వరూపమై వర్థిల్లుతుంది. యమదూతలు అక్కడకు రాలేరు. సర్వపాప సంహారకమైన ఈ తులసీవనాన్ని ఎవరు ప్రతిష్ఠిస్తారో, వారికి యమధర్మరాజును దర్శించే పని వుండదు. అనగా, నరకానికి వెళ్లరనీ పుణ్యాత్ములై స్వర్గాన్నే పొందుతారని భావము. గంగాస్నానం, నర్మదా దర్శనం, తులసీ సేవనం, ఈ మూడూ సమాన ఫలదాయకాలేనని చెప్పబడుతూంది. తులసిని ప్రతిష్ఠించినా, తడిపినా, తాకినా, పెంచినా, మానసిక శారీరకపాపాలేగాక, మాటలవలని పాపాలూ కూడా మటుమాయమై పోతాయి.

తులసి గుత్తులతో శివ, కేశవులను అర్చించినవాడు ఖచ్చితంగా మోక్షాన్ని పొందుతాడనడంలో ఎటు వంటి సందేహమూ లేదు. పుష్కరాది తీర్థాలు గంగాది నదులు, విష్ణ్వాది దేవతలు తులసి దళాలతో నివసిస్తూంటారు. ఎన్ని పాపాలు చేసినవాడైనా సరే ఎవడైతే శరీరానికి తులసి మట్టిని పూసుకుని మరణిస్తున్నాడో, అటు వంటి వానిని చూసేందుకు యముడు కూడా భయపడతాడు. అటు వంటి వాడు విష్ణు సాయుజ్యాన్ని పొందుతున్నాడనడం సత్యం, సత్యం. ముమ్మాటికీ సత్యం. తులసి చెట్టు యొక్క గంధాన్ని ధరించేవాడికి పాపాలు కొంచెం కూడా అంటవు. తులసీవనపు నీడలో పితృశ్రాద్ధ చేసినట్లయితే, అది పితరులకు అక్షయ పదాన్నిస్తుంది. అదే విధంగా -

**ధాత్రీ (ఉసిరి) మహిమ**

ఉసిరిచెట్టు నీడను పిండప్రదానం చేసిన వారి పితరులు నరకం నుంచి విముక్తులవుతారు. ఎవడైతే తన శిరస్సు పైనా, ముఖమందునా, దేహమందునా, చేతులందునా ఉసిరిపండును ధరిస్తున్నాడో వాడు సాక్షాత్ విష్ణుస్వరూపుడని తెలుసుకోవాలి. ఎవడి శరీరం పై ఉసిరిక ఫలమూ, తులసీ, ద్వారకోద్భవమైన మృత్తికా వుంటాయో నిస్సందేహంగా వాడు జీవన్ముక్తుడేనని తెలుసుకో. ఉసిరిపండ్లనీ, తులసీదళాన్ని కలిపిన జలాలతో స్నానమాడిన వాడికి తక్షణమే గంగా స్నానఫలం లభిస్తుంది. ఉసిరిపత్రితోగాని, ఫలాలతో గాని దేవతాపూజ చేసిన వాడికి ముత్యాలతోనూ, మాణిక్యాలతోనూ, బంగారంతోనూ ఆరాధించిన ఫలం ప్రాప్తిస్తుంది. సూర్యుడు తులాగతుడైన కార్తీకమాసంలో చేయబడే యజ్ఞయాగాదులు, తీర్థ సేవనలు విశేష ఫలితాలనిస్తాయి. సమస్త దేవతలూ, మునులూ కూడా ఈ కార్తీకమాసంలో ఉసిరిక చెట్టుని ఆశ్రయించుకుని వుంటారు.

ఏ నెలలోనైనా సరే - ఎవడైతే ద్వాదశినాడు తులసిదళాలను, కార్తీకం ముప్పది రోజులలోనూ ఉసిరికపత్రిని కోస్తున్నాడ వాడు నింద్యాలైన నరకాలనే పొందుతున్నాడు. కార్తీకమాసంలో ఎవడైతే ఉసిరిచెట్టు నీడన భోజనం చేస్తాడో, వాడి యొక్క ఒక సంవత్సరపు దోషం తొలగిపోతుంది. ఉసిరినీడన విష్ణుపూజ చేసినట్లయితే - అన్ని విష్ణు క్షేత్రాలలోని శ్రీహరిని ఆరాధించిన పుణ్యం కలుగుతుంది. శ్రీహరి లీలలనీ, మహిమలనీ చెప్పడానికి ఏ ఒక్కరికీ కూడా ఎలాగైతే సాధ్యం కాదో, అదే ప్రకారం ఈ తులసీ ధాత్రీ వృక్షాల మహిమల్ని చెప్పడం కూడా చతుర్ముఖుడైన బ్రహ్మకుగాని, సహస్రముఖుడయిన శేషునికి గాని సాధ్యం కాదు. ఈ ధాత్రీ తులసీ జననగాథ ఎవరు వింటున్నారో, వినిపిస్తున్నారో వాళ్లు తమ పాపాలను పోగొట్టుకున్నవారై తమ పూర్వులను కూడి శ్రేష్ఠమైన విమానంలో స్వర్గానని పొందుతున్నారు.

**పదునేడవ, పదునెనిమిదవ అధ్యాయములు**
**ఇరువది నాలుగవ (బహుళ నవమి) నాటి**
**పారాయణం సమాప్తం**

# ఫుడ్‌ని అల్యూమినియం ఫాయిల్‌తో స్టోర్ చేస్తున్నారా



కానీ, అల్యూమినియం వంట పాత్రల్లో వండడం పర్లేదు.. కానీ, అల్యూమినియం ఫాయిల్‌లో ఉంచి ఓవెన్‌లో పెట్టడం మంచిది కాదని చెబుతున్నారు. హై టెంపరేచర్‌తో తయారు చేసిన అమ్ల, స్పైసీ ఫుడ్‌తో ఇది ప్రత్యేకంగా ఉంటుంది. తరచుగా.. అల్యూమినియం ఫాయిల్‌లో మిగిలిన అన్నం ఎక్కువ సమయం ఫ్రెష్‌గా ఉంచేందుకు వాడతాం. అందులో కాకపోతే కంటెయినర్స్‌లో పెట్టి కవర్ చేస్తాంది.

ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ ఎలెక్ట్రోకెమికల్ సైన్స్ జర్నల్‌లో ప్రచురించిన ఓ పరిశోధన ప్రకారం, లోహం, అల్యూమినియం రేకు నుండి చాలా స్టిమ్యులేషన్, ముఖ్యంగా స్వేదనజలం, అమ్ల, ఆల్కలీన్ ద్రావణంలో బయటకు వస్తుంది. ఆల్కహాలిక్, సెలైన్ వాటితో పోలిస్తే ఇది అమ్ల, సజల ద్రావణాలలో గణనీయంగా ఎక్కువగా ఉన్నట్లు తెలిసింది. అలాగే, అల్యూమినియం ఫాయిల్ హై టెంపరేచర్ పరిస్థితులకు అంచనా వేసిప్పుడు, అది ఆహారాలలో లోహం కలిసేందుకు దారి తీస్తుంది.

మనం అల్యూమినియం ఫాయిల్‌లో మిగిలి పోయిన ఫుడ్‌ని నిల్వ చేయకూడదనే ఇతర కారణాలలో ఒకటి.. లోపలే బ్యాక్టీరియా పెరిగేలా చేస్తుంది. మరుసటి రోజు ఆహారం పాడవుతుంది. దీనిని సరిగ్గా చుట్టకపోతే త్వరగా చెడిపోతుంది.

అల్యూమినియం ఫాయిల్ బదులుగా మనం మిగిలిన ఫుడ్‌ని స్టోర్ చేసేందుకు, ఎక్కువ సమయం తాజాగా ఉంచేందుకు ర్యాప్స్, మూతలను ఎంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. మనం క్లింగ్ ర్యాప్‌ని వాడినప్పుడు అది ఆహారంలోకి ఆక్సిజన్ రాకుండా చేస్తుంది. కాబట్టి, మీ గిన్నె, ప్లేట్‌ని కవర్ చేసేందుకు ఇది చాలా మంచి ఆప్షన్. మీకు క్లింగ్ ర్యాప్ లేకపోతే.. మూత ఉన్న కంటెయినర్ వాడడం మంచిది. ఎందుకంటే ఆక్సిజన్‌తో సంబంధం లేకుండా ఆహారాన్ని రక్షిస్తుంది. కానీ, ఓ కంటెయినర్‌లో ఆహారాన్ని వేసినప్పుడు గది ఉష్ణోగ్రత వద్ద ఉండేలా చూసుకోండి. మిగిలిన ఆహారాన్ని ఫ్రీజర్‌లో వేర్వేరు బ్యాగులు, కంటెయినర్‌లలో నిల్వ చేయడం చివరి ఆప్షన్‌గా పెట్టుకోండి. ఇది పనిని ఈజీగా కూడా చేస్తుంది.

# కృష్ణ తులసి ఆకులతో.. ఈ అనారోగ్యాలు మాయం



భారతీయ జీవనశైలిలో తులసి మొక్క ఒక భాగం. దాదాపు అందరి ఇళ్లల్లోనూ తులసి మొక్క ఉంటుంది. తులసిని లక్ష్మీ స్వరూపంగా కొలుస్తూ ఉంటారు. ఇక ఆయుర్వేదంలో తులసికి ప్రత్యేక స్థానం ఉంది. అనేక వ్యాధులను నయం చేయడానికి తులసిని వాడుతూ ఉంటారు. తులసి ఆకుల్లో ఔషధ గుణాలు మెండుగా ఉంటాయి. అందుకే దీన్ని 'క్వీన్ ఆఫ్ హెర్బ్స్' అంటారు. దీనిలో 'ఎ, సి' విటమిన్లు, కాల్షియం, ఐరన్, క్లోరోఫిల్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయని చాలా మందికి తెలుసు. మరి మీరూ కృష్ణ తులసి గురించి ఎప్పుడైనా విన్నారా? తులసిలో చాలా రకాలు ఉంటాయి, వాటిలో కృష్ణ తులసి ఒకటి. దీని ఆకుల నుంచి మూలాల వరకు అద్భుతమైన ఔషధ గుణాలు దాగి ఉన్నాయని ఆయుర్వేద డాక్టర్ రేఖ అన్నారు. కృష్ణ తులసి మనస్సు, శరీరానికి టానిక్‌లా పనిచేస్తుందన్నారు. కృష్ణ తులసిని తీసుకుంటే.. అనేక అనారోగ్యాలు దూరం అవుతాయని డాక్టర్ రేఖ సూచించారు.

**కృష్ణ తులసి ఎలా గుర్తించాలి..** కృష్ణ తులసిని.. అనేక ప్రాంతాల్లో శ్యామ తులసి అని కూడా పిలుస్తుంటారు. ఎందుకంటే దీని రంగు కృష్ణుడు మాదిరిగా ఉంటుంది అంటే ఊదా కలర్‌లో ఉంటాయి. కృష్ణ తులసి ఆకులు, కాండం, గింజలు కూడా ఊదా రంగులో ఉంటాయి. కృష్ణ తులసిని ఆయుర్వేదంలో అనేక వ్యాధుల చికిత్సలో వినియోగిస్తూ ఉంటారు. దీని ఆకులతో పాటు గింజలు, వేరులో కూడా అద్భుతమైన ఔషధగుణాలు ఉన్నాయి.

**డయాబెటిస్‌కు చెక్..** కృష్ణ తులసి టైప్ 2 డయాబెటిస్, ప్రీ-డయాబెటిస్ చికిత్సలో సహాయ పడుతుంది. హెల్త్‌లైన్ ప్రకారం, కృష్ణ తులసి ఆకులు తీసుకుంటే.. రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుంది. ప్రీ-డయాబెటిస్ ఉన్నవారు.. తరచు కృష్ణ తులసి ఆకులు తింటే.. మధుమేహం వచ్చే ముప్పు తొలగిపోతుంది.

**కొలెస్ట్రాల్ కరుగుతుంది..** కృష్ణతులసి తీసుకుంటే చెడు కొలెస్ట్రాల్ కరుగుతుందని జంతువులపై చేసిన అధ్యయనంలో తేలింది. చెడు కొలెస్ట్రాల్ కారణంగా హైపర్‌టెన్షన్, గుండె సమస్యలు, స్ట్రోక్ ముప్పు పెరుగుతుంది. ప్రతి రోజూ ఉదయం రెండు కృష్ణ తులసి ఆకులు నమిలితే.. శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయి కూడా పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

**స్ట్రెస్ మాయం అవుతుంది..** ఈ రోజుల్లో స్ట్రెస్ పెద్ద సమస్యగా మారింది. బీజీలైఫ్ స్టైల్ కారణంగా చాలా మంది స్ట్రెస్‌తో బాధపడుతున్నారు. ఇలాంటి వారికి కృష్ణ తులసి మంచి ఔషధంలా పనిచేస్తుంది. దీని ఆకుల్లో అడాప్టొజెన్‌లు ఉంటాయి. ఇవి ఒత్తిడి, ఆందోళనను దూరం చేస్తాయి. రోజు కృష్ణ తులసి ఆకులు నమిలితే.. మానసిక ఆరోగ్యం బాగుంటుంది. తులసిలోని ఔషధ గుణాలు ఒత్తిడిని తగ్గిస్తాయి.

**దగ్గుకు మందులా పని చేస్తుంది..** శీతాకాలం జలుబు, దగ్గు ఎక్కువగా వేధిస్తూ ఉంటాయి. మీకు పొడి దగ్గు, శ్లేష్మంతో దగ్గు ఉంటే కృష్ణ తులసితే దగ్గు సిరప్ తయారు చేసుకోవచ్చని ఆయుర్వేద డాక్టర్ రేఖ చెప్పారు. ఈ సిరప్ జలుబు, దగ్గుకు ఔషధంలా పనిచేస్తుంది. ఊపిరితిత్తులలో పేరుకుపోయిన కఫాన్ని తొలగిస్తుంది.

**ఎలా చేసుకోవాలి..?**

ముందు 2,3 కృష్ణ తులసి ఆకుల నుంచి రసం తీసుకోండి. తర్వాత దానికి 2 టీస్పూన్ల తేనె, చిటికెడు పసుపు, పావు చిటికెడు నల్ల మిరయాల పొడిని కలపండి. ఈ మిశ్రమాన్ని రోజుకు 2 నుంచి 3 సార్లు రెండు టీస్పూన్ల చొప్పున తీసుకోండి.

**ఈ లాభాలు ఉంటాయి..**

కృష్ణ తులసి ఆకులు బ్రాంకైటిస్‌ను నయం చేస్తాయి. మలేరియా జ్వరాన్ని తగ్గిస్తాయి. ఎగ్జిమా వంటి చర్మ వ్యాధుల చికిత్సలో వీటిని వాడతారు. కంటి సమస్యలు, కడుపులో పుండ్లను నయం చేస్తుంది. అతిసారం, వికారం, వాంతులకు గొప్ప ఔషధంలా పనిచేస్తుంది. కృష్ణ తులసిని తీసుకోవడం వల్ల శరీరం డీటాక్స్ అవుతుంది. కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి. జీర్ణక్రియకు మంచిది.

# చలికాలంలో పెరుగు తినవచ్చా, తినకూడదా.. ఆయుర్వేదం ఏం చెబుతోంది?



చలికాలంలో కొన్ని పదార్థాలు తీసుకోవాలా వద్దా అనే గందరగోళం ఉంటుంది. అందులో పెరుగు ఒకటి. చలికాలంలో తినాలా వద్దా అనే ప్రశ్న తలెత్తుతుంది. పెరుగులో క్యాల్షియం పుష్కలంగా ఉంటుంది.

మారుతున్న కాలంలో అనేక ఆరోగ్య సమస్యలు వేధిస్తున్నాయి. ఇప్పుడు చలికాలం మొదలైంది. కాబట్టి మనం తినే ఆహారంలో అవసరమైన మరియు ముఖ్యమైన మార్పులు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఫుడ్ లవర్స్ వివిధ రకాల రుచికరమైన ఆహారాన్ని తినాలనుకుంటున్నారు. కొంతమంది పాల ఉత్పత్తులు, స్వీట్లు, జంక్ ఫుడ్ మరియు హాట్ ఫుడ్ తినడానికి ఇష్టపడతారు. ఈ సీజన్‌లో చాలా పండ్లు మరియు కూరగాయలు మార్కెట్‌లో లభిస్తాయి. ఇది ఆరోగ్య పరిరక్షణకు ఎంతో మేలు చేస్తుంది.

చలికాలంలో పెరుగు తినాలా వద్దా? కానీ చలికాలంలో కొన్ని పదార్థాలు తీసుకోవాలా వద్దా అనే గందరగోళం ఉంటుంది. అందులో పెరుగు ఒకటి. చలికాలంలో పెరుగు తినాలా వద్దా అనే ప్రశ్న తలెత్తుతుంది. శీతాకాలంలో, అనేక పదార్థాలు మార్కెట్లోకి వస్తాయి. వాటిలో కూరగాయలు మరియు పండ్లు కనిపిస్తాయి, ముఖ్యంగా ముల్లంగి, బంగాళాదుంపలు, మెంతులు, కొత్తిమీర ఆకుకూరలు. చాలా మంది వీటిని రోటీతో సలాడ్ రూపంలో తీసుకుంటారు. కానీ దానితో రైతా చేయడానికి లేదా పుల్లావ్ చేయడానికి పెరుగు రైతా అవసరం. రైతా లేకుండా పూలావ్ రుచిగా ఉండదు. కొంతమంది పెరుగు లేకుండా ఫలావ్ తినరు.

పెరుగు పోషకాల నిధి పెరుగులో కాల్షియం పుష్కలంగా మరియు సమృద్ధిగా ఉంటుంది. ఇది మంచి బ్యాక్టీరియా మరియు ప్రోటీన్లకు మంచి మూలం. ఇందులో విటమిన్లు, మెగ్నీషియం మరియు పొటాషియం కూడా ఉన్నాయి. ఇది మీ ఆరోగ్యానికి మేలు చేసే విటమిన్ B6 మరియు B12 వంటి పోషకాలను అందిస్తుంది.

చలికాలంలో పెరుగు తీసుకోవడం గురించి ఆయుర్వేదం ఏం చెబుతోంది? ఆయుర్వేద నిపుణుడు డాక్టర్ దీక్షా భావ్‌సర్ సవాలియా ప్రకారం, పెరుగు రుచిలో పుల్లని మరియు వేడిగా ఉంటుంది. మరియు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. దీన్ని తీసుకోవడం వల్ల బరువు పెరుగుతారు, శారీరక బలం పెరుగుతుంది మరియు జీర్ణక్రియ మెరుగుపడుతుంది. చలిలో పెరుగు తినడం మానుకోండి. ఇది గ్రంధుల నుండి స్రావాన్ని పెంచుతుంది. ఇది మొత్తం ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే కఫ సమస్యకు దారితీస్తుంది. శ్లేష్మం పేరుకుపోవడం వల్ల శ్వాసకోశ సమస్యలు, ఆస్తమా, జలుబు మరియు దగ్గు ఉన్నవారికి చాలా సమస్యలు వస్తాయి. కాబట్టి చలికాలంలో మరియు ముఖ్యంగా రాత్రిపూట పెరుగు తినడం మానుకోండి.

పెరుగు ఎప్పుడు, ఎలా తీసుకోవాలి? స్థూలకాయం, దగ్గు సమస్య, రక్తస్రావం సమస్య, వాపు సమస్య ఉన్నవారు పెరుగు తినకూడదని నిపుణులు చెబుతున్నారు. రాత్రిపూట పెరుగు తినకూడదు. మీరు పెరుగు తినాలనుకుంటే, మధ్యాహ్నం మరియు తక్కువ పరిమాణంలో తినండి.

పెరుగు రోజూ తినకూడదు. పెరుగు రోజూ తినకూడదు. మీరు ప్రతిరోజూ పెరుగు తినాలనుకుంటే, రాళ్ళ ఉప్పు, ఎండుమిరియాలు మరియు జీలకర్ర వంటి మసాలా దినుసులతో మజ్జిగ తాగండి.

పెరుగును పండ్లతో కలపి తినకూడదు. పెరుగును పండ్లతో కలపి తినకూడదు. దీర్ఘకాలం తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు మరియు అలర్జీలు రావచ్చు. పెరుగు మాంసం మరియు చేపలతో తినకూడదు. పెరుగు వేడి పదార్థంతో పాటు శరీరంలో విషాన్ని కలిగిస్తుంది.

# పడుకునే ముందు తల స్నానం చేయకూడదు



స్నానం మనకు మానసిక మరియు శారీరక ఆరోగ్యాన్ని మరియు చురుకుదనాన్ని ఇస్తుంది. కానీ గమనించదగ్గ విషయం ఏమిటంటే ఇది తరచుగా సమయానికి ఉండాలి. చక్కటి చల్లటి నీటితో స్నానం చేయడం ఆరోగ్యకరం, అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. కానీ వైద్య పరంగా చూస్తే పడుకునే ముందు తలస్నానం చేయడం వల్ల మంచి నిద్ర వస్తుంది. వాస్తవానికి, ఈ ఆరోగ్యకరమైన అలవాటు మంచి కంటే ఎక్కువ హాని చేస్తుంది.

చాలా మందికి దీని గురించి తెలియదు అనేది నిజం. కాబట్టి ఆరోగ్యం, అందం, మానసిక, శారీరక శక్తి కోసం తలస్నానం చేసేవారు నిద్రకు ఉపక్రమించే ముందు త్వరగా స్నానం చేయడంపై శ్రద్ధ పెట్టాలి. ఎందుకంటే నిద్రకు ఉపక్రమించే ముందు తలస్నానం చేయకుండా జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్య సమస్యలను కొంతమేరకు పరిష్కరించుకోవచ్చు. దాని గురించి మీరు తెలుసుకోవలసిన వాటిని చూద్దాం.

నిద్ర పోతుంది ఈ స్నానం వల్ల నిద్ర పోతుంది. ఎందుకంటే పడుకునే ముందు ఈ స్నానం మీ నిద్రకు భంగం కలిగిస్తుంది. మీ శరీర ఉష్ణోగ్రత కొద్దిగా తగ్గినప్పుడు మీరు బాగా నిద్రపోయే అవకాశం ఉంది. మీ శరీరం రాత్రి మంచి నిద్ర కోసం సిద్ధం చేయడం ప్రారంభించినప్పుడు, మీ ఉష్ణోగ్రత కొద్దిగా పడిపోతుంది. కానీ స్నానం మీ శరీర ఉష్ణోగ్రతను పెంచుతుంది మరియు మీ శరీరాన్ని గందరగోళానికి గురి చేస్తుంది. మీరు స్నానం చేయకుండా నిద్రపోలేరని అనిపిస్తే, పడుకునే ముందు ఒక గంట లేదా రెండు గంటల ముందు వెచ్చని స్నానం చేయండి.

హృదయ స్పందన రేటు పెరుగుతుంది గోరువెచ్చని నీళ్లతో స్నానం చేయడం వల్ల మీ గుండె కొట్టుకునేలా చేస్తుంది అనేది నిజం. వేడి నీరు మీ రక్తపోటును పెంచుతుందని, ఇది మీ శరీరాన్ని వేడెక్కించి గుండెపై ఒత్తిడిని కలిగిస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మీ హృదయ స్పందన రేటు పెరిగినప్పుడు, అది తరచుగా మిమ్మల్ని మరింత వణుకుతుంది. ఇది చివరికి మరిన్ని ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. పడుకునే ముందు స్నానానికి నో చెప్పడం వెనుక కారణం అదే.

బరువు పెరగడానికి కారణమవుతుంది వేడి స్నానం తర్వాత రుచికరమైన విందు తినడం రోజును ముగించడానికి మరియు చివరకు నిద్రపోవడానికి గొప్ప మార్గంగా అనిపించవచ్చు. కానీ వాస్తవానికి, తిన్న తర్వాత స్నానం చేయడం వల్ల మీ జీర్ణవ్యవస్థ గందరగోళానికి గురవుతుంది మరియు బరువు పెరగడానికి కారణమవుతుంది. సరిగ్గా జీర్ణం కావాలంటే కడుపులో రక్త ప్రసరణ పెరగాలి, స్నానం చేయడం వల్ల శరీరంలోని ఇతర భాగాలకు రక్త ప్రసరణ కూడా పెరుగుతుంది. కానీ సాయంత్రం పడుకునే ముందు తలస్నానం చేయాలని అనిపిస్తే, తిన్న తర్వాత కనీసం 30 నిమిషాలు వేచి ఉండటం మంచిది.

జుట్టుకు హానికరం పడుకునే ముందు తలస్నానం చేయడం మరియు తడి వెంట్రుకలతో పడుకోవడం వల్ల మీ జుట్టు చిందరవందరగా మారుతుంది. ఇది ఆరోగ్య సవాళ్లను కలిగి ఉండదనేది నిజం. తడి వెంట్రుకలతో నిద్రించడం వల్ల మీ దిండు తేమను గ్రహించేలా చేస్తుంది, హానికరమైన బ్యాక్టీరియా పెరగడానికి సరైన వెచ్చని, తేమతో కూడిన వాతావరణాన్ని సృష్టిస్తుంది. ఇది తరచుగా దురద, చికాకు మరియు చుండ్రు వంటి వివిధ స్కాల్ప్ సమస్యలకు దారితీస్తుంది. అందుకే స్నానం చేసే ముందు ఇలాంటి పరిస్థితుల గురించి ఆలోచించడం మంచిది.

# వంటింట్లో దొరికే పదార్థాలతో ఈ చలికాలంలో మీ చర్మాన్ని కాపాడుకోండి



శీతాకాలం ప్రారంభం అయింది. వాతావరణం పొడిగా మారింది. చర్మం, జుట్టు కూడా చలికాలంలో పొడిబారినట్లు అనిపిస్తుంది. సీజన్‌లో పోషకాహారలోపానికి గురవుతాయి.

కఠినమైన శీతాకాలం నుండి మీ చర్మాన్ని, జుట్టును రక్షించడానికి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. సరైన జాగ్రత్తతో హైడ్రేట్ చేయడం చాలా ముఖ్యం. మీ చర్మం, వెంట్రుకలు నిస్తేజంగా, పొడిగా, పెళుసుగా మారకుండా కాపాడుకోవడానికి ఈ శీతాకాలంలో వంటింట్లో దొరికే ఈ పదార్థాలను ఉపయోగించండి. వీటి వల్ల మీరు అందంగా కనిపిస్తారు.

1. అరటి ఏడాది పొడవునా సులభంగా లభించే పండు అరటి పండు. అరటి మీ చర్మానికి జుట్టుకు ఉత్తమ సహజ పదార్థం. చర్మాన్ని మాయిశ్చరైజ్ చేస్తూ శుభ్రం చేయడానికి ఇది సహాయపడుతుంది. అరటిపండు గుజ్జును తేనెతో మిక్స్ చేసి, మీ ముఖానికి ఫేస్ ప్యాక్‌ని అప్లై చేయడం వల్ల చర్మం మృదువుగా మారుతుంది. మీరు అరటిపండును గుజ్జు చేసి మీ జుట్టుకు హెయిర్ మాస్క్‌గా కూడా అప్లై చేసుకోవచ్చు. ఇది తేమతో కూడిన మేన్ కోసం జుట్టును హైడ్రేట్ చేస్తుంది. షాంపూలు, కండీషనర్‌లతో సహా సౌందర్య ఉత్పత్తులను తయారు చేయడంలో అరటిపండ్లు ముఖ్యమైన పదార్థంగా ఉండటానికి ఇది ప్రధాన కారణం.

2. పాలు చర్మాన్ని, జుట్టును రక్షించే ఉత్తమమైన, అత్యంత శక్తివంతమైన పదార్థాలలో పాలు ఒకటి. పచ్చి పాలను, నీటిని కలిపి జుట్టుకు రాస్తే ప్రీ-కండీషనర్‌గా పని చేస్తుంది. అలాగే ఈ మిశ్రమాన్ని చర్మంపై రాస్తే మృదువుగా అవుతుంది. మీ ముఖానికి తేనెతో పాలను అప్లై చేసి, 15 నుండి 20 నిమిషాల తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. స్నానం చేయడానికి గంట ముందు పాలను జుట్టుకు అప్లై చేసి గోరు వెచ్చని నీటితో కడిగేస్తే సిల్కీ హెయిర్ మీ సొంతం అవుతుంది.

3. తేనె ముఖ్యంగా శీతాకాలంలో తేనె యొక్క ప్రాముఖ్యత గురించి ఎంత చెప్పినా తక్కువే. ఇది భారతీయ వంటశాలలలో కనిపించే అత్యంత శక్తివంతమైన పదార్థాలలో ఒకటి. ఇది చర్మాన్ని తేమగా మారుస్తుంది. ఫైన్ లైన్స్ మరియు ఇతర వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కొబ్బరి నూనె లేదా మీకు ఇష్టమైన నూనెతో కలిపినప్పుడు, అది మీ జుట్టు తంతువులకు గొప్ప మాయిశ్చరైజర్‌గా ఉపయోగించవచ్చు. ఇది పగిలిన, ఎండిన పెదవులను మృదువుగా మారుస్తుంది.

4. ఓట్ మీల్ గ్రేట్ స్కిన్‌కేర్ గుణాలను కలిగి ఉన్న ఓట్ మీల్ శరీరాన్ని ముఖాన్ని శుభ్రపరుస్తుంది. పెరుగు లేదా తేనెతో కలిపినప్పుడు, ఇది గొప్ప ఫేస్ మాస్క్‌గా తయారవుతుంది. చలికాలంలో చేతులను మృదువుగా చేస్తుంది. ఓట్ మీల్ పొడిని మాడుకు పట్టేలా రాస్తే డాండ్రఫ్ సమస్య తొలగిపోతుంది. ఇది చలికాలంలో జుట్టుకు సంబంధించిన సాధారణ సమస్య అయిన చుండ్రును తగ్గించడంలో సహాయపడుతుంది.

5. అలోవెరా చర్మ సంరక్షణ, జుట్టు సంరక్షణలో కలబంద యొక్క ప్రాముఖ్యత గురించి అందరికీ తెలిసిందే. ఈ పదార్థాన్ని ఏడాది పొడవునా సౌందర్య పదార్థంగా ఉపయోగించగలిగినప్పటికీ, ముఖ్యంగా శీతాకాలంలో దీనికి చాలా ప్రాముఖ్యత ఉంది. విటమిన్ ఇ, సి మరియు బీటా-కెరోటిన్‌తో సమృద్ధిగా ఉన్న కలబంద శీతాకాలంలో పొడి మరియు దెబ్బతిన్న చర్మాన్ని మరియు స్కాల్ప్‌ను సులభంగా ఉపశమనం చేస్తుంది.

6. కొబ్బరి నూనె చలికాలంలో కొబ్బరినూనె చాలా ముఖ్యమైన సౌందర్య పదార్థం. గోరువెచ్చని కొబ్బరినూనె పొడిబారిపోయిన, నిస్తేజమైన జుట్టుకు సహజమైన ఔషధం మాత్రమే కాదు, చలికాలపు కఠినత్వం నుండి చర్మాన్ని రక్షించే కొవ్వు ఆమ్లాలతో సమృద్ధిగా ఉంటుంది. కొబ్బరి నూనెతో మీ స్కాల్ప్‌లో మసాజ్ చేయండి. మీ చర్మం, శరీరం యొక్క ఎండిపోయినట్లు కనిపించే ప్రాంతాలను కూడా మసాజ్ చేయండి. పగిలిన మడమల మీద కూడా ఇది అద్భుతాలు చేస్తుంది.

7. అవోకాడోలో ఉండే ఎసెన్షియల్ ఆయిల్స్ కారణంగా చలికాలంలో చర్మానికి మరియు జుట్టుకు మంచి తోడుగా నిలుస్తుంది. ఈ నూనెలు చర్మంలోని తేమను పునరుద్ధరించగలవు. అందుకే అవకాడోలను ముఖానికి, శిరోజాలకు పోషణగా ఉపయోగిస్తారు. మీరు అవకాడోను మెత్తగా చేసి చలికాలంలో మీ పొడి చర్మానికి అప్లై చేయవచ్చు. ఇందులో ఉండే విటమిన్ ఇ చర్మానికి మంచి పోషకంగా ఉంటుంది. అదేవిధంగా అవోకాడో గుజ్జును జుట్టు తంతువులకు అప్లై చేయడం వల్ల వాటిలో ఉండే ప్రొటీన్లు, అమినో యాసిడ్లు, ఐరన్ మొదలైన వాటి వల్ల నిస్తేజంగా, ఎండిన మరియు చిరిగిన జుట్టు తంతువులను రిపేర్ చేస్తుంది.

8. నెయ్యి ఆయుర్వేదంలో జాబితా చేయబడిన ఐదు అమృతాలలో ఒకటి నెయ్యి. అన్ని చర్మ సంరక్షణ ఉత్పత్తులకు నెయ్యి తల్లి లాంటిదని అంటారు. నెయ్యిలోని కొవ్వు ఆమ్లాలు చర్మాన్ని లోతుగా తేమగా ఉంచడమే కాకుండా మృదువుగా ఉంచడంలో సహాయపడతాయి. మీరు మీ ముఖం మరియు శరీరానికి నేరుగా నెయ్యి రాసుకోవచ్చు. ఇలా రోజూ నెయ్యి చర్మానికి రాసుకుంటే చలికాలంలోనూ కాంతివంతమైన చర్మం మీ సొంతం అవుతుంది.

9. ఆలివ్ ఆయిల్‌లోని ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెకు మరియు మొత్తం ఆరోగ్యానికి మాత్రమే కాదు, చలికాలంలో చర్మానికి కూడా వైద్యం చేస్తాయి. ఆలివ్ నూనెను పాలు, తేనె లేదా ఇతర సహజ పదార్థాలతో కలిపి మాయిశ్చరైజింగ్ ఫేస్ ప్యాక్ తయారు చేసుకోవచ్చు. ఆలివ్ నూనెను సమయోచితంగా ఉపయోగించడం వల్ల మీ చర్మం తేమగా ఉంటుంది.

## తొక్కే కదా అని తేలికగా తీసుకోవద్దు.. నిమ్మతొక్కలో దాగివున్న అద్భుత ప్రయోజనాలు తెలుసుకోండి.!



ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కూరగాయలు, పండ్ల పాత్ర ఉంటుంది. సాధారణంగా పండ్లు తిన్న తర్వాత తొక్కలను పారేస్తాం. అయితే మనం చెత్తలో వేసే పండ్ల తొక్కలు అద్భుతమైన ప్రయోజనాలను కలిగి ఉన్నాయని మీరు నమ్ముతారా? అవును ఇది నిజం. పండ్ల తొక్కలలో ఆరోగ్యానికి అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి.

నిమ్మ తొక్క ప్రయోజనాలు.. నిమ్మకాయ మాత్రమే కాదు దాని తొక్క కూడా బరువు తగ్గడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. నిమ్మకాయ ఒక అద్భుత పండు. మనలో చాలా మంది నిమ్మకాయను ఉపయోగించిన తర్వాత దాని చర్మాన్ని పారేస్తుంటారు. మనం పారేసే నిమ్మతొక్కలో క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి.

ఒత్తిడిని తగ్గిస్తుంది.. నిమ్మ తొక్కలో డి-లిమోనెన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది టాక్సిన్స్ ను కూడా తొలగిస్తుంది. నిమ్మ తొక్కలలో ఫ్లేవనాయిడ్లు ఉంటాయి. ఇవి ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. ఒత్తిడిలో ఉన్నవారు నిమ్మ తొక్కలను తినడం వల్ల ప్రయోజనం పొందవచ్చు.

టాక్సిన్స్ ను తొలగిస్తుంది.. శరీరంలో కొవ్వులు పెరగడం వల్ల శరీరంలో టాక్సిన్స్ కూడా పెరుగుతాయి. నిమ్మ తొక్క తినడం వల్ల శరీరంలోని టాక్సిన్స్ తొలగిపోయి శరీరం ఆరోగ్యవంతంగా మారి శరీర బరువు గణనీయంగా తగ్గుతుంది.

కొవ్వును కరిగిస్తుంది.. నిమ్మ తొక్కలో ఉండే విటమిన్ సి కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది.

నిమ్మ తొక్కతో కలిపిన వేడి నీరు.. నిమ్మకాయ తొక్కను తీసుకుని సుమారు 2 లీటర్ల నీటిలో 30 నిమిషాలు ఉడకబెట్టండి. స్టవ్ ఆఫ్ చేసిన తర్వాత కాచిన వేడినీళ్లను వడపోసి చల్లార్చి తాగాలి. రోజూ ఉదయాన్నే నిమ్మతొక్క కలిపిన వేడి నీళ్లలో తాగితే బరువు గణనీయంగా తగ్గుతారు. అలాగే మలబద్ధకం, అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి రకరకాల శారీరక రుగ్మతలు ఎప్పటికీ రావు.

# ఘనంగా పడమటమ్మ తల్లి అమ్మవారి సారె ఊరేగింపు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కశింకోట లో వేంచేసి ఉన్న శ్రీ పడమటమ్మతల్లి అమ్మవారి సారె ఊరేగింపు బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు, ఆయన తనయుడు సతీష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారికి మహిళలు పూలు జల్లి ఘన స్వాగతం పలికారు. అర్చకులు ఆశీర్వచనం పలికారు, సాలువల కప్పి పూలమాలతో సత్కరించారు. అనంతరం కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎంవీఆర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎంవీఆర్ ని ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంవీఆర్, ఆయన తనయుడు సతీష్ లు అమ్మవారి సారె ఊరేగింపు లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పడమటమ్మతల్లి అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు, సిద్ది రెడ్డి శ్రీనివాసరావు, ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, కలగా శివానందం, గొంతున అప్పాజీ, తాళ్లపల్లి శ్రీనివాసరావు, సురా భాస్కర్ రావు, నడిపల్లి సన్యాసి , వేగి వెంకట్రావు,ఎంవీఆర్ యువసేనసభ్యులు, అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే
ప్రకటన నెం. eT-West-WAT-17-2022, తేదీ. 09.11.2022
పని పేరు: డివిజనల్ ఇంజనీరు (వెస్ట్)/ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేరు డివిజన్ వారి పరిధీ నందు వంతెన నెంబర్లు 777, 817, 848, 860, 873, 735, 742, 776, 799, 815 & 821 యొక్క ORN-3 మైనరు వంతెనలు మెరుగుపరచుటకు బ్యాలన్స్ పనులు.
సుమారు పని విలువ: ₹ 2,75,28,497.90, బయానా: ₹ 2,87,700/-, పని పూర్తి చేయు కాలం: 12 నెలలు
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 08.12.2022న 1330 గంటలకు
పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా ఇట్టి ఇ-టెండర్లుకు సంబంధించి పంపిన మాన్యువల్ ఆఫర్లు అంగీకరించబడవు.
పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లుతో పాటు http://www.ireps.gov.in వెబ్సైట్ నందు లభిస్తాయి.
సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహాయీయటమైనది.
డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్) వాల్తేరు
PR-696/N/22-23

# సౌత్ ఏసీపీకి అభినందనలు తెలిపిన స్టీల్ ఇంటక్ నాయకులు



గాజువాక, (విశాఖ సమాచారమ్): విశాఖ సౌత్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన టి. త్రినాధ్ ని బుధవారం జాతీయ ఇంటెక్ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ నేతృత్వంలో స్టీల్ ఇంటక్ నాయకులు కలిసి సౌత్ ఏసీ పీ గా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఆయనకు పుష్ప గుచ్ఛం అందజేసి శాలువా కప్పి అభినంద నలు తెలిపారు. గాజువాక ప్రాంతంలో గతంలో పనిచేసి సమర్థవంతమైన అధికారిగా పేరున్న త్రినాద్ మరల సౌత్ ఏసీపీగా రావడం గొప్ప విషయమని, శాంతి భద్రతలు కాపాడేందుకు తీసుకున్న చర్యలకు యూనియన్ తరుపున పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నీరుకొండ రామచంద్రరావు, మంత్రి శంకర్నారాయణ, ఎం.కృష్ణారావు, గంగవరం గోపి, కొవిరి సత్యారావు, అప్పలరాజు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక శాఖ వీధి శాఖా గ్రంథాలయంలో గ్రంధాలయ వారో త్సవాల సందర్భం గా బుధవారం గ్రంధాలయ పితామహుడు పద్మశ్రీ వెంకట రమణయ్య చిత్ర పటానికి స్థానిక సిద్దార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేష న్ అధ్యక్షులు బల్లా నాగభూష ణము పూలమాల వేసి ఘన నివాళి లర్పించారు. వారోత్సవాల సందర్భంగా దివ్యాంగులకు వక్తృత్వ పోటీలను నిర్వహించారు..ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ముగింపు వేడుకల లో బహుమతులను అంద జేస్తా మని గ్రంధాలయాధికారి తెలియ చేసారు.

# 19న పాలకొండలో జగనన్న క్రీడా సంబరాలు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పాలకొండలో ఈ నెల 19న జగనన్న క్రీడా సంబరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడల చీఫ్ కోచ్ ఎస్. వేంకటేశ్వర రావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్ర ప్రదేశ్ క్రీడా ప్రాదికార సంస్థ అద్వర్యంలో జగనన్న క్రీడా సంబరాలను రూ.50 లక్షల కాష్ ప్రైజ్ తో కబడ్డీ, వాలీ బాల్ (స్త్రీ, పురుషులు), క్రికెట్ (పురుషులకు) క్రీడా పోటీలను నియోజకవర్గ, జిల్లా, జోనల్ మరియు రాష్ట్ర స్థాయిలలో నాలుగు దశలలో నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఇందులో బాగంగా జిల్లాలో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలలో నిర్వహిస్తున్నామని చెప్పారు. 19వ తేదీన పాలకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నియోజకవర్గ స్థాయి ఎంపికలు ఉదయం 8 గంటల నుండి జరుగుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్, శాసన సభ్యులు విశ్వాసరాయి కళావతి, పాలకొండ సబ్- కలెక్టర్ పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనుటకు 17 సంవత్సరాలు పైబడి వయస్సు (తేది 31.12.2005 నాటికి జన్మించిన వారు అర్హులు) కలిగి ఉండాలని, సంబంధిత ధ్రువపత్రాలు సమర్పించాలని చెప్పారు. ఆధార్, రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఆసక్తి గల క్రీడాకారులు 19వ తేదీ ఉదయం 8 గంటలకు ఎంపిక పోటిలలో పాల్గొనాలని కోరారు. వివరాలకు వి. పుష్పనాధం, వ్యాయమ ఉపాధ్యాయులు ఇన్-ఛార్జ్ నిర్వహణ అధికారిని 9908689050 సంప్రదించాలని కోరారు.

# ఈనెల 20న విచ్చేస్తున్న అయోధ్యుని రథయాత్రలో అందరూ భాగస్వాములుకండి



పిఠాపురం, (విశాఖ సమాచారమ్): అయోధ్య నుండి పిఠాపురం ఈనెల 20వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు శ్రీరామరాజ్య రథయాత్ర అయోధ్య నుండి పిఠాపురం రానుందని విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు డి. వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశంలో ఉత్తరాఖండ్ కు చెందిన అరుణ్ స్వామీజీ ఇరువురు మీడియా తో మాట్లాడుతూ ఈ రథయాత్ర అయోధ్య నుండి మొదలయ్యిందని విజయవాడ మీదుగా నేరుగా పిఠాపురం చేరుకుంటుందని ప్రతి ఒక్కరూ ఈ రథయాత్రలో భాగస్వాములు అవి శ్రీరాముల వారి ఆశీస్సులు పొంది రథయాత్రను జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో భాగంగా పట్టణ రహదారుల్లో భారీ ఎత్తున బైక్ ర్యాలీ కూడా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాదం హేమంత్, దడల నాని బాబు, రమణ బాబు, ఓప్ సింగ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి బోర్లను ప్రారంభించిన కార్పొరేటర్ నీలిమ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 80 వార్డ్ లో గవరపాలెం శ్రీ మరిడిమాంబ అమ్మవారి గుడి వద్ద బుధవారం త్రాగునీరు కొరకు హ్యాండ్ బోర్లు ను కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూస్థానిక ప్రజలు త్రాగునీరు కొరకు జీవీఎంసీ నిధులతో హ్యాండ్ బోరు నిర్మించడం జరిగిందని, త్వరలోనే సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఆమె వార్డు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. 80వ వార్డు ఇంచార్జ్ కొణతాల భాస్కరరావు, గౌరీ పిఎసిఎస్ చైర్మన్ కాండ్రేగుల కృష్ణ అప్పారావు, బొడ్డేడ శంకరరావు, కాండ్రేగుల రామ అప్పారావు, విల్లూరి శేఖర్, సచివాలయ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వెయిట్ లిఫ్టర్ జ్యోత్స్నకు తెలుగుదేశం పార్టీ అన్ని విధాల అండగా ఉంటుంది



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం అగ్గి మర్రి చెట్టు వద్ద ఉన్నశ్రీ గౌరీ పరమేశ్వరి అమ్మవారులను మంగళవారం రాత్రి మాజీ శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు స్వామి వారి దర్శించుకొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయ శాశ్వత చైర్మన్ కొణతాల కారుబాబు నాగ జగదీష్ ను సత్కరించి శ్రీ గౌరీ పరమేశ్వరి అమ్మవారి మెమొంటోని అందించారు. అనంతరం భరతనాట్య కార్యక్రమంలో పాల్గొని నాట్యం చేసిన చిన్నారులను అభినందించి ఉన్నతమైన స్థానానికి రావాలని, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. భరతనాట్య శిక్షకురాలు శిరీష నుప్రత్యేకంగా అభినందించారు. ఇదే వేదికపై జాతీయస్థాయి వెయిట్ లిఫ్టర్ ఆడారి జ్యోత్స్న నాగ జగదీష్ అభినందించారు. జాతీయ స్థాయిలో ఉత్తరప్రదేశ్లో నిర్వహించిన నేషనల్ లో బంగారు పథకాన్ని సాధించారని రాజస్థాన్ లో జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో రజిత పథకాన్ని, 2022లో హైదరాబాదులో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పథకాన్ని సాధించిందని కానీ ఇంటర్నేషనల్ పోటీలకు పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనడానికి ఆర్థిక స్తోమత , ప్రభుత్వ ప్రోత్సహం లేకపోవడం వలన ఆ చిన్నారి కల కలగనే మిగిలిపోయిందని నిర్వాహకులు తెలిపారు. దీనిపై స్పందించిన నాగ జగదీష్ తెలుగుదేశం పార్టీ తరపున ఆర్థికంగా ఆదుకొని జోత్స్న కళలు నెరవేర్చే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా నాగ జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాసదన కార్యదర్శి కాండ్రేగులు తేజ వ్యాఖ్యాతగా కాండ్రేగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం



నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా పాత్రికేయులు జాతీయ పత్రిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు నక్కపల్లి కేజీబీవీ పాఠశాలలో సమాజంలో పత్రికలు పాత్రని అంశం పైన నిర్వహించిన వ్యాచరించిన పోటీల్లో విజేతలకు బహుమతులను ఎండిఓ దెందుకూరు సీతారామరాజు తాహసిల్దారు సుబ్రమణ్య శాస్త్రి ఎంఈఓ డివిడి ప్రసాద్ రాష్ట్ర ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎన్ వి ఎస్ ఆచార్యులు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుందూరు రాజు ప్రిన్సిపాల్ త్రివేణి చేతుల మీదుగా బహుమతులు అందచేశారు సీనియర్ పాత్రికేయులకు సన్మాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే పాయకరావు పేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆచంట రామకృష్ణ ఎలక్ట్రాన్ మీడియా ప్రధాన కార్యదర్శి సేనాపతి లోవరాజు ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సహకారంతో ఘనంగా సమావేశం జరిగింది అధికారులను మెమొంటాలతో పాత్రికేయులు సత్కరించారు. ముందుగా ఇటీవల మరణించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి రాము గారికి విద్యార్థులు పాత్రికేయులు అధికారులు ఘనంగా నివాళులర్పించారు.

# యమా రిబ్బన్ తయారీ యూనిట్‌కు శంకుస్థాపన



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నంలోని రాంబిలిలో యమా రిబ్బన్ తయారీ యూనిట్ ను కాన్సుల్ జనరల్ ఝూ లియూ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో సజావుగా అభివృద్ధి చెందుతున్నందుకు యమా రిబ్బన్‌ను ఆయన అభినందించారు. స్థానిక ఉపాధి కల్పన, ఆర్థిక అభివృద్ధికి కంపెనీ అందిస్తున్న సహకారాన్ని ప్రశంసించారు. ఈ చైనీస్ కంపెనీకి మద్దతు ఇచ్చినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక బాధ్యతలను నెరవేర్చడం, వాటాదారుల న్యాయబద్ధమైన డిమాండ్లు, దీర్ఘకాలంలో ఫలితాలను సాధించడం చైనా-భారత్ ఆర్థిక, వాణిజ్య సంబంధాల అభివృద్ధికి ఎక్కువ సహకారం అందించడం తదితర పేర్కొన్నారు.

కాన్సుల్ జనరల్ ఝూ సీపీసీ 20వ జాతీయ కాంగ్రెస్‌కు నివేదికలో వివరించిన చైనా ఆర్థిక అభివృద్ధి వ్యూహానికి సంబంధించిన సంబంధిత విషయాలను కూడా పరిచయం తెలిపారు. లోక్‌సభ సభ్యురాలు బీశెట్టి సత్యవతి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, భారత కేంద్ర ప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖ డైరెక్టర్ ఇతర స్థానిక ప్రముఖులు అధికారులు ఆహ్వానం మేరకు ఈ వేడుకకు హాజరయ్యారు.

రిబ్బన్ ప్రపంచంలోని ప్రముఖ రిబ్బన్ తయారీదారు యమా అన్నారు. ఇది 2014లో తన భారతీయ కంపెనీని విశాఖపట్నంలోని ప్లాంట్‌లో స్థాపించిందన్నారు. ఇక్కడ తయారు చేయబడిన ఉత్పత్తులు యూఎస్ మార్కెట్‌కు ఎగుమతి చేయబడతాయన్నారు. ప్రస్తుతం, కంపెనీ 600 కంటే ఎక్కువ మంది స్థానిక ఉద్యోగులను కలిగి ఉందన్నారు.

# అత్యంత వైభవోపేతంగా కోటి తులసి పత్రి కుంకుమార్చనలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని గవరపాలెం లో ఉన్న శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానంలో ఈనెల 11 నుండి ప్రారంభమైన కోటి తులసపత్రి కోటి కుంకుమార్చనలు బుధవారం అత్యంత వైభవపేతంగా జరిగాయి. అర్చకులు విగ్నేశ్వరుని పూజతో కార్యక్రమంతో ప్రారంభించారు. పూజలో పాల్గొన్న దంపతులకు లక్ష్మీనారాయణ విగ్రహాన్ని తులసపత్రి కుంకుమలను ఆలయ కమిటీ ఏర్పాటు చేసింది. ప్రముఖ అర్చక ఎగ్జామినర్ బొంకుపల్లి సత్యనారాయణ నేతృత్వంలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ప్రముఖ వేద పండితులు వెంపరాల చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో 30 మంది అర్చకుల వేద మంత్రోచ్ఛరణలు ఆరవ రోజుకు 70 లక్షలకు చేరుకున్నాయని రిత్వికులు తెలిపారు. కార్యక్రమం ప్రారంభంలో వేద పండితులు గోపూజ కార్యక్రమాన్ని నిర్వహించి పూజలో కూర్చున్న దంపతులుగోశాల చుట్టూ ప్రదక్షిణలు చేయించి గోమాతకు పూజలు చేయించారు. అనంతరం శ్రీ లక్ష్మి నారాయణునికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు బొడ్డేడ సన్యాసినాయుడు బుద్ధ రమణా జీ, కోశాధికారి కర్రి శివ సూర్యనారాయణ, పెంటకోట ఉమామహేశ్వరరావు పెంటకోట బాలకృష్ణ, ఆళ్ల రామలక్ష్మి నరసింగ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి శ్రీ లక్ష్మి నారాయణునికి పూజలు సమర్పించారు. ఆలయ కమిటీ భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# నెల్లిపూడి ఎస్సి వాడ లో 300 కుటుంబాలకు త్రాగునీరు, స్మశానవాటిక సదుపాయాలు కల్పించాలి



పాడేరు/గంగవరం, (విశాఖ సమాచారమ్): బీజేపీ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బీజేపీ ఎస్సి బస్తీ సంపర్క అభియాన్ కార్యక్రమంలో రంపచోడవరం గంగవరం మండలం నెల్లిపూడి గ్రామంలో 300 కుటుంబాలకు బీజేపీ బస్తీ సంపర్క అభియాన్ వీధి సమావేశంలో గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు ,దశాబ్దాలుగా తాము ఎస్సి కులంగా జీవిస్తున్న తమకు ప్రభుత్వ పథకాలు అందడం లేదని కొంతమంది ఎస్సిలను వాల్మీకులను ఎస్టీ లుగా ప్రభుత్వం గుర్తించి మరో వర్గాన్ని ఎస్సి లు చూస్తూ ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లో తమకు రిజర్వేషన్లు లేక ఇబ్బందులు పడుతున్నామని వారు బస్తీ సంపర్క లో వాపోయారు, తమ గ్రామానికి జలజీవన్ మిషన్ ద్వారా కుళాయిలు వేసినా వారాయనికి ఒకసారి త్రాగునీరు అందిస్తే ఆరు రోజులు త్రాగునీరు లేకుండా ఉందని అన్నారు,ప్రభుత్వం అధికారులు స్పందించి తమ గ్రామానికి చనిపోయిన వారికి పుడ్చు కోడానికి స్థలం లేదని ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు తమకు స్మశానవాటిక భూమి ఏర్పాటు చేయాలని కోరారు.

# జర్నలిస్టు బ్రతుకు "చిత్రం"!

చేత పెన్ను.. కెమెరా కన్ను.. గట్టిగా రాసే వెన్ను.. దంచి కొట్టే గుండె దన్ను.. అవినీతిపై ఎక్కుపెట్టే గన్ను సెటైర్ అయితే ఫన్ను.. యాజమాన్యాల నోట్లో జున్ను రాసేవాడి నోట్లో నిత్యం మన్ను.. జీవితాన లేదు తీరుతెన్ను కష్టాలకూ ఉండదు దరితెన్ను.. జిందగీకే లేని దారితెన్నూ..!

మంచి వార్త రాస్తే గుండె నిండు, అక్రమం చూస్తే కడుపు మండు, వార్తే పుడ్డు..పేపరే బెడ్డు.. ఎవరినైనా ఏదైనా అడగడానికి అహం అడ్డు.. బ్రతుకు సాగరంలో ఈదులాటకు ఆత్మాభిమానమే తెడ్డు..!

ముంచేసే హుదూదైనా కాటేసే కరోనా అయినా.. ఇళ్లు కాలుతున్నా .. ఎండ పేలుతున్నా.. అందరికంటే ముందు కెమెరా జర్నలిస్టుగా పహారా.. బాధితులతో వాయిస్ ఓవర్ నీ చానల్ కు నీ వార్తే టర్నోవర్ ఓ కితాబైనా ఇవ్వడు ఓనర్.. నీ కవరేజే నిన్ను చేస్తుంది విన్నర్..!

బాగా రాసావు.. ఈ ఒక్క మాటతో పొంగిపోయే అల్పసంతోషి.. అది చాలు ఆ రోజల్లా ఖుషి.. అన్నం లేకపోయినా బ్రతికేస్తాడు నీలోని మనిషి.. వార్తను బ్రతికించి తాను ఆకలితో చచ్చిపోయే అక్షర రుషి.. రాత్రంతా కడుపులో కాలు పెట్టి పడుకుని మళ్లీ ఉదయాన్నే వార్తల కోసం పరుగులు తీసే నిత్య అన్వేషి..!

జాతీయ పత్రికా దినోత్సవం
సందర్భంగా జర్నలిస్టు సోదరులకు జోహార్లు అర్పిస్తూ
సురేష్ కుమార్ ఎలిశెట్టి
9948546286

# ఏనుగులకు ఇంకా ఎంతమంది ప్రజలు బలవ్వాలి




పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఏనుగులకు ఇంకా ఎంతమంది బలవ్వాలి పాలకుల నిర్లక్ష్యానికి బలి కావాల్సిందేనా అంటూ పార్వతీపురం మన్యం జిల్లా సీపీఐ కార్యదర్శి. కూరంగి మన్మదరావు. బుధవారం నాడు అటవీ అరణ్యం భవనం దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది.కొమరాడ మండలంకళ్ళికోట గ్రామంలో ఏనుగు దాడిలో మరణించిన కౌలు రైతు దాసరి గోవింద తో పాటు ఇటీవల కాలంలో అటు పాలకొండలో ఇటు పార్వతీపురంలో ఉన్న ఏనుగుల గుంపుల వల్ల సుమారు 20 మంది వరకు మృతి చెందడం జరిగింది. నేటికి ఆ కుటుంబాలకు పరిహారం పూర్తిగా అందలేదని వందలాది ఎకరాల్లో వరి,అరటి,చెరకు వంటి వందలాది ఎకరాల్లో పంట నష్టం జరిగినప్పటికీ నేటికి రైతులకు అందలేదని అదే సందర్భంలో అనేక చోట్ల ఏనుగుల దాడిలో మూగ జీవాలు మృతి చెందాయని వాటికి పూర్తి పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే రెండు చోట్ల ఉన్న ఏనుగుల గుంపులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. అంతవరకు రైతుల పక్షాన ఈ ప్రాంత ప్రజల పక్షాన సిపిఐ పార్టీ పోరాటం చేస్తుంది తెలిపారు. అలాగే ధర్నా వద్ద కొన్ని డిమాండ్లు కూడా చేశారు ఏనుగులు అడవికి లేదా జూ.కి తరలించాలి .ఏనుగులు దాడిలో చనిపోయిన కుటుంబం వారికి .పది లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు .ఏనుగులు గుంపు సంచారంతో పంటలకు పూర్తి నష్టం వచ్చింది పంట నష్టపోయిన రైతులందరూ నష్టపరిహారం యుద్ధ ప్రాతిపదికంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కురంగి మన్మధరావు, బుడితి అప్పలనాయుడు సంఘం జిల్లా కార్యదర్శి,పార్టీ కార్యవర్గ సభ్యులు జి సూరయ్య,ఈవీ నాయుడు,జిల్లా సమితి నాయకులు పువ్వుల ప్రసాదు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడప గడపకు మన ప్రభుత్వంలో అమర్నాథ్ కు అపూర్వ స్వాగతం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రతి ఇంటా ఘన స్వాగతం.. ఆత్మీయ ఆదరణ.. ఆప్యాయతతో కూడిన పలకరింపులతో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం మండలంలోని త్రిపురవానిపాలెం, అచ్చుతాపురం గ్రామాలలో బుధవారం జరిగింది. స్థానిక ప్రజా ప్రతినిధుల రాకతో ఊరూరా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. సంక్షేమ, అభివృద్ధి పథకాలను పారదర్శకంగా సంతృప్త స్థాయిలో తమ గడప వద్దకే చేరవేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజానీకం నిండు మనసుతో ఆశీర్వదించారు. పింఛన్ల నుంచి ఫీజుల దాకా.. ఇళ్ల పట్టాల నుంచి అమ్మ ఒడి వరకు మూడున్నర ఏళ్లలో 95% హామీలను నెరవేర్చి ప్రజల చెంతకు చేరుకోవడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

లబ్ధిదారులకు సీఎం రాసిన లేఖలను ప్రజా ప్రతినిధులు ప్రతి ఇంటికి వెళ్లి మంత్రి గుడివాడ అమర్నాథ్ అందించారు. సమస్యలను తెలుసుకుంటూ అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తుండటంతో మంచి స్పందన లభించింది.ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ప్రతీ బిడ్డా చదువుకోవాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు 100 శాతం నేరుగా ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. అర్హత ఉంటే ప్రతిఒక్కరికీ పథకాలు మంజూరవుతాయని తెలిపారు.అచ్చుతాపురం, త్రిపురవానిపాలెం గ్రామాలలో ప్రధాన సమస్య డ్రైనేజీ,రోడ్లు కావాలని మంత్రికి స్థానికులు వివరించారు.అచ్చుతాపురం గ్రామంలో అసంపూర్తిగా ఉన్నా అంగనవాడి భవనానికి గ్రామానికి విడుదల అయిన 20లక్షల నిధులలో ఖర్చు చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. అంగనవాడి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమంలో భాగంగా చిన్నారులను ఎత్తుకుని తినిపించారు.కార్యక్రమంలో మండల ఎంపీపీ కలగ లక్ష్మీ గున్నయ్య నాయుడు, జిల్లా వైసీపీ అధిక ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, వైస్ ఎంపిపీ నమ్మి మీనా గణేష్, గ్రామ సర్పంచ్ కలిగేట్ల.. నాయుడు,మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మలసాల కిషోర్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కరక సోమునాయుడు,ప్రజాప్రతినిధులు,అధికారులు,సచివాలయాల సిబ్బందితో కలసి వలంటీర్లు పర్యటనల్లో పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన కంచర్ల



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): విశాఖ జిల్లా కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నిర్వహించె ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం లోభాగంగా విశాఖపట్నం కైలాసగిరి పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లొ క్రికెట్ టోర్నమెంట్ లను ప్రారంభిచారు ఈ సందర్భంగా ప్రముఖ సినీ హీరో సూపర్ స్టార్ కృష్ణ అకాల మరణానికి చింతిస్తూనమని,ఆయన చిత్రపటానికి పూలమాల వేసి అయన శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన మరణం చిత్ర పరిశ్రమకు ఆయన అభిమానులకు తిరనీ లొటని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఉపకార్ సేవా సంస్థ ద్వారా నిర్వహిస్తున్న విశాఖ జిల్లా సినీ కళాకారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి తనను ముఖ్య అతిథిగా ఆహ్వానించడం ఆనందాన్ని ఇచ్చిందనిఅని మూడు రోజులు జరిగే ఈ క్రికెట్ టోర్నమెంట్ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు సూపర్ స్టార్ కృష్ణకు అంకితం ఇస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో సంస్థ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధం చేసుకుంటున్నామని అన్నారు కార్యక్రమంలో సినీ దర్శకులు యాద్ కుమార్. మేనేజర్ బాలగంగాధర్. సంస్థల ప్రతినిధులు నగేష్. సుదీర్. కళాకారుల సేవా సంఘం ప్రతినిధి క్యాలు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు మొదటిరోజు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ను సంస్థల అధినేత కంచర్ల అచ్యుతరావు ప్రారంభించారు మూడో రోజు జరగబోయే కార్యక్రమంలో వారికి బహుమతి ప్రధానం చేయనున్నామని తెలియజేశారు.

# కాలువలలో పూడికలు తొలగించిన పంచాయతీ కార్మికులు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలోని కొత్తూరు పంచాయతీలోని ఎన్జీవోస్ కాలనీలో కాలువల్లో పూడికలను 11వ వార్డు మెంబర్ దొడ్డి రమణ తీయించారు. చినుకు పడితే చాలు ముంపుకు గురయ్యే ఎన్జీవోస్ కాలనీలో కాలనీవాసులకు ప్రధాన సమస్య అయిన డ్రైనేజీ సమస్యను పంచాయతీ అధికారులు పరిష్కార కృషి చేయాలని రమణ కోరారు. ప్రధాన డ్రైనేజీ ఏర్పాటు చేయాలని, అలాగే మంచినీటి సమస్య పరిష్కరించాలని కోరారు. కాలువలో పేరుకుపోయిన పూడికను తీయించేందుకు సహకరించిన పంచాయతీ ఈవో రమా కుమారి, సర్పంచ్ లక్ష్మీ ప్రసన్న, ఎంపీటీసీ లక్ష్మి, పంచాయతీ సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలాగే తన సొంత స్థలంలో కాలువలు ఏర్పాటు చేసిన సతీష్ కు రమణ ధన్యవాదాలు తెలిపారు. కాలనీలో ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండడం వలన దోమల బెడద ఎక్కువగా ఉన్నదని దోమల నివారణకునీటిని తరలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పంచాయతీ పాలకమండలి ఆయన కోరారు. సమస్యను చెప్పిన వెంటనే సమస్య పరిష్కారం కోసం సహకరించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి భీశెట్టి జగన్ కు రమణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# బస్తీ సంపర్క అభియాన్ బస్సు యాత్ర విజయవంతం చేయాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): బస్తీ సంపార్క్అభియాన్ బస్సు యాత్ర విజయవంతం కావాలని బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రెసిడెంట్ సురగాల ఉమామహేశ్వరరావు , జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావుఅన్నారు. వారి ఆధ్వర్యంలో పార్వతీపురం పట్టణంలో బుధవారం నాడు 10వ వార్డు పెద్ద మాదిక వీధిలో బస్తీ సంపర్క్ అభియాన్ బస్సు యాత్ర కార్యక్రమాన్నిచేపట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుడిసె దేవానంద్ హాజరయ్యారు.అనంతరం గుడిసె దేవానంద్ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఆదేశాల మేరకు రాష్ట్రంలో బస్తీ సంపర్క్ అభియాన్ బస్సు యాత్ర చేపట్టడం జరుగుతుంది అన్నారు.రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ దళితులపై జరుగుతున్న దాడులపై భూ అక్రమ లపై రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపులు చేస్తుందని అన్నారు .రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారిమల్లించి రాష్ట్ర ప్రభుత్వం దళితులకు మోసం చేస్తుందన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం పది లక్షల మంది దళితులు యువకులకు ఉద్యోగాలు లేకపోవడం వలన యువకులు మద్యానికి గంజాయి కి అలవాటు పడి రోడ్ను మీద పడుతున్నారు .అలాగే దళితుల దగ్గర నుండి భూములు లాక్కొని ఆర్థిక వనరులు దెబ్బ కొట్టే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు .గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ఇప్పుడున్న ప్రభుత్వం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎస్సీ,ఎస్టీ నిధులు ఇవ్వకుండా ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం దళితులంటే చిన్నచూపుపైచూస్తున్నారు .ఈ రాష్ట్ర ప్రభుత్వం దళితులపై అక్రమ కేసులు పెట్టి అన్ని విధాలుగా కక్ష సాధింపులు జరుగుతుంది. అన్నారు .అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ఎస్సీ ఎస్టీ దళితులకు అన్ని విధాలుగా నిధులు మంజూరు చేస్తుంటా ఆదుకుంటుంది. ఈ రాష్ట్ర ప్రభుత్వం కి ఎస్సీ ఎస్టీ దళితులు వచ్చే ఎన్నికల్లో బుద్ధి వచ్చేటట్టు చేయాలి అన్నారు. అలాగే రాష్ట్రంలో 2024 బిజెపికి ఒక్క అవకాశాన్ని కల్పించాలని అలాగే పార్వతపురం బిజెపికి 2024 లో ఒక్క అవకాశాన్ని కల్పించాలని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ పార్టీ ఎస్సీ మోర్చా ప్రెసిడెంట్ గుడిసె దేవానంద్ రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రెసిడెంట్ సురగాల ఉమామహేశ్వరరావు బీజేపీపార్టీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావుబిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మక జయరాజు పాలూరు భారతి బిజెపి పార్వతీపురం మండల అధ్యక్షుడు ఆర్ తిరుపతిరావు పార్టీ నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై దాడులు చేసిన పోలీసులు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా ఎస్పీ గౌతమి శాలి, ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది మంగళవారం మద్యం, ఇసుక, గంజాయి, పశువులు అక్రమ రవాణా, కోడి పందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, కేసులు నమోదు చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను పరిశీలించి ప్రమాదాలు గల కారణాలపై రోడ్డు భద్రతా కమిటీ సర్వే నిర్వహిస్తున్నారు.వి.మడుగుల పోలీస్ స్టేషన్ పరిధి 2021 సంవత్సరం గంజాయి

కేసులో తప్పించుకుని తిరుగుతున్న అల్లంగి సింహాచలం, మీభ గ్రామం, ముంచింగిపుట్టు మండలానికి చెందిన వానిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. పోలీసులు, సెబ్ అధికారులు అక్రమ సారా తయారీ దారులపైదాడులు నిర్వహించి, 8 కేసులు నమోదు చేసి, 7 మందిని అరెస్టు చేసి, 400 లీటర్ల బెల్లం పులుపు ధ్వంసం చేసి, 11.25 లీటర్ల నాటు సారా, 4.5 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 28 మందిపై కేసులు నమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 13 గురి పై కేసులు నమోదు చేశారు. ఎం.వి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 479 కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా రూ.91,745/- లను విధించారు. ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి, 26 మందితో యాప్ డౌన్లోడ్చేయించారు. ఇప్పటి వరకు 5,07,689 మంది యాప్ డౌన్లోడ్ చేయించగా, 1,87,559 మంది తో రిజిస్ట్రేషన్ చేయించారు.

సాగర కవచ్ కార్యక్రమంలో భాగంగా రెండు రోజులపాటుఇండియన్ నేవీ, కోస్ట్ గార్డ్, మెరైన్ పోలీసులు మరియు అనకాపల్లి జిల్లా పోలీసులు ఉమ్మడిగా సముద్ర తీర ప్రాంత భద్రతపై విన్యాసాలు నిర్వహిస్తున్నారు.

కార్తీకమాసం సందర్భంగా పిక్నిక్ జరిగే ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఆదేశాలతో పోలీసు అధికారులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లా పోలీసులు వాహన తనిఖీలు, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడం, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం, ఈవ్ టీజర్ లకు, గ్రామదేవతల పండగలలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా గ్రామస్తులకు కౌన్సిలింగ్ చేయడం, ట్రాఫిక్ భద్రత నియమాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు.

మహిళా పోలీసులు తమ పరిధిలోని గ్రామస్తులకు సైబర్ క్రైమ్స్, ఓటిపి ఫ్రాడ్స్ మరియు తక్కువ వడ్డీకి సులభతరమైన లోన్లు ఇస్తామని చెప్పి జరిగే మోసాల పై గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్నారు.

# ఏపీ ప్రభుత్వం పై బీజేపీ కుట్ర - కమలం నేత చెబుతుందేంటి..!!



తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేసారు. కేంద్రంతో ఏపీ సీఎం జగన్ సన్నిహితంగా ఉంటున్నా..ఏపీ ప్రభుత్వాన్ని అస్థిరపర్చేందుకు బీజేపీ నేతలు కుట్ర చేసారని, ఇంత కంటే అన్యాయం ఉంటుందా అని పార్టీ సమావేశంలో వ్యాఖ్యానించారు. దీని పైన బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహా రావు స్పందించారు. ఏపీ ప్రభుత్వాన్ని అస్తిరపరిచేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందన్నది చీప్ పబ్లిసిటీగా కొట్టి పారేసారు. పూర్తిగా అవాస్తవం, నిరాధారమైన కట్టు కథ అల్లుతున్నారని ఫైర్ అయ్యారు.

కట్టుకథలు, కాల్పనిక విషయాలు సృష్టించి కేసీఆర్ రాజకీయ సంచలనం కోసం ప్రయత్నిస్తున్నారుని జీవీఎల్ తీవ్రంగా స్పందించారు. వైసీపీకి లేని భయాలు కేసీఆర్‌కు ఎందుకని ప్రశ్నించారు. కేసీఆర్ ను ఏమైనా వైసీపీ స్పోక్స్ పర్సన్ గా నియమించారా అంటూ నిలదీసారు. భారత రాష్ట్ర సమితి అని పెట్టాను కనుక అన్ని రాష్ట్రాల గురించి మాట్లాడాలనే ప్రయత్నంగా అభివర్ణించారు. అందులో భాగంగా మీడియా కవరేజ్ కోసం చేసే ప్రయత్నం తప్ప మరొకటి కాదుని జీవీఎల్ పేర్కొన్నారు. కీసీఆర్ వైసీపీని ఎమైనా నడిపిస్తున్నారా అని ప్రశ్నించారు.

వైసీపీ ప్రతినిధిగా మాట్లాడుతున్నారా అంటూ నిలదీసారు. తెలంగాణలో జరిగిందే అవాస్తవమని ఫాం హౌస్ ఎపిసోడ్ , వీడియోల పైన జీవీఎల్ తేల్చి చెప్పారు. అదే విషయాన్ని తమ పార్టీ నాయకత్వం గట్టిగా చెప్పిందని వివరించారు. అబద్ధాలు, అవాస్తవాలు ద్వారా ప్రచారం పొందాలని చూస్తే విశ్వసనీయతకు భంగం వాటిల్లడం ఖాయమని హెచ్చరించారు. కేసీఆర్ తప్పుడు వ్యాఖ్యలు, కథనాలు మానుకుంటే మంచిదని సూచించారు.

2024లో భారతీయ జనతాపార్టీ, జనసేనతో కలిసి ప్రత్యామ్నాయంగా మారతామని జీవీఎల్ ధీమా వ్యక్తం చేసారు. ఎన్నికల ముందు బీజేపీలో పెద్ద సంఖ్యలో చేరికలు వుంటాయని ధీమా వ్యక్తం చేసారు. అధికారంలోకి రావడానికి ఎన్నికల ముందు చేరికలను ప్రోత్సహిస్తామని చెప్పారు. కేసీఆర్ కల్పించుకున్న కొత్త స్క్రిప్ట్ తో పాటుగా కథ, నిర్మాణం అంతా ఆయనదేనని ఎంపీ జీవీఎల్ వ్యాఖ్యానించారు.


## ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్స్‌కు విజ్ఞప్తి !

- ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో ఓటు కొరకు నమోదు చేసుకున్న పట్టభద్రులందరికి కృతజ్ఞతలు !
- సుమారు 2,69,535 ధరఖాస్తులుకై కృషి చేసి ఆ బాధ్యతను తమ భుజస్కందాలపై వేసుకొని తమ వంతు సహాయ సహకారాలు అందించిన ఉద్యోగ, ఉపాధ్యాయ, న్యాయవాద, ప్రజా సంఘాలకు మరియు వాలంటీర్లకు నా హృదయపూర్వకమైన కృతజ్ఞతలు.

ఇంతవరకు నమోదైన ధరఖాస్తులలో
మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు మరియు కొత్త ధరఖాస్తులకై ప్రభుత్వం మరలా
**నవంబరు 23 నుండి డిశంబరు 9 వరకు**
అవకాశం కల్పించినందుకు సంతోషిస్తున్నాను.

సలహా సూచనలకు సంప్రదించండి : 9440357499

For Online Applications : https://ceoaperolls.ap.gov.in/AP_MLC2023/online2/form18.aspx

మీ ఓటు నమోదు ఉత్తరాంధ్ర అభివృద్ధికి నాంది...



ఉత్తరాంధ్ర MLC అభ్యర్థి
గంటి రవికుమార్
M.Com., M.B.A., M.J.M.C.


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.